జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

రంగారెడ్డి | శుక్రవారం 30 అక్టోబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 107 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

మియాపూర్ భూములు సర్కారువే..

550 ఎకరాల 39 గుంటల స్థలంపై సుప్రీంకోర్టు తుది తీర్పు

రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై పహాణీల్లో అక్రమంగా పేర్ల నమోదు

1949 జాగీర్ల రద్దు చట్టంతోనే భూములు ప్రభుత్వ పరం

కబ్జాదారుల పత్రాలన్నీ నకిలీవేనని తేల్చేసిన ధర్మాసనం.. వీటి విలువ రూ.20 వేల కోట్లకు పైనే!

న్యూఢిల్లీ:
రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ గ్రామంలో ఉన్న 550 ఎకరాల 39 గుంటల అత్యంత విలువైన భూమిపై రాష్ట్ర ప్రభుత్వానిదే పూర్తి హక్కు అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ భూములపై యాజమాన్య హక్కులు కోరుతూ బండారి రామచందర్‌తో పాటు ఇతర వ్యక్తులు, కోఆపరేటివ్ సొసైటీలు దాఖలు చేసిన పలు సివిల్ అప్పీళ్లను కొట్టివేసింది. ఈ వివాదంలో ఉమ్మ డి ఏపీ హైకోర్టు 2003 ఏప్రిల్ 16న ఇచ్చిన తీర్పును సమరి?థస్తూ జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం గురువారం 44 పేజీల తుది తీర్పు వెలువరించింది.

సర్కారీ పోరంబోకు.. ఆపై జాగీరు

మియాపూర్‌లోని సర్వే నంబర్ 100లో 277.05 ఎకరాలు, సర్వే నంబర్ 101లో 273.34 ఎకరాలు కలిపి మొత్తం 550 ఎకరాల 39 గుంటల భూమి దశాబ్దాలుగా వివాదంలో ఉంది. 1912లో జరిగిన సర్వే ప్రకారం ఈ భూములను సెత్వార్, క్లాసర్ రికార్డుల్లో 'సర్కారీ పోరంబోకు'గా నమోదు చేశారు. ఆ తర్వాత 1927లో జస్టిస్ రీల్లీ నేతృత్వంలోని పైగా కమిషన్ నివేదిక ఆధారంగా నిజాం నవాబు ఈ మియాపూర్ గ్రామాన్ని రఫీ ఉన్నీసా బేగానికి జాగీరుగా కేటాయించారు. 1929లో ఆరో నిజాం జారీ చేసిన ఫర్మాన్ ద్వారా ఈ జాగీర్లు ఆమె వారసులకు దక్కాయి. 1949 ఆగస్టు 15న ఏపీ (తెలంగాణ ప్రాంత) జాగీర్ల రద్దు చట్టం అమలులోకి రావడంతో ఈ భూములన్నీ రాష్ట్ర ప్రభుత్వం (అప్పట్లో హైదరాబాద్ స్టేట్-- దివానీ) పరమయ్యాయి. ఆ చట్టం ప్రకారం జాగీర్దార్లకు కేవలం నష్టపరిహారం (కమ్యుటేషన్ మొత్తం) మాత్రమే దక్కుతుంది. రఫీ ఉన్నీసా బేగం కుమారుడు నవాబ్ మహమ్మద్ ఖైసరుద్దీన్ ఖాన్ రూ.1,20,303 కమ్యుటేషన్ పరిహారాన్ని తీసుకున్నట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. పరిహారం తీసుకున్న తర్వాత ఈ భూములపై అతనికి గానీ, వారసులకు గానీ ఎలాంటి హక్కులు ఉండవని కోర్టు స్పష్టం చేసింది. ఈ భూములకు సంబంధించి 1950--53 మధ్య రెవెన్యూ రికార్డులు, పహాణీల్లో కొందరు అధికారుల అండతో అక్రమంగా రహీమున్నీసా బేగం పేరును పట్టాదారుగా చేర్చినట్లు పేర్కొంది. జాగీర్ల రద్దు చట్టం ప్రకారం భూములు ప్రభుత్వానికి బదిలీ అయిన తర్వాత అధికారులకు రికార్డులు మార్చే అధికారమే లేదని ధర్మాసనం స్పష్టం చేసింది.

ల్యాండ్ గ్రాబింగ్ కోర్టు తీర్పుల సమర్థింపు

వివిధ ఆధారాలు చూపుతూ మొత్తం మూడు వర్గాలు ఈ భూములపై హక్కులు కోరాయి. నవాబ్ ఖైసరుద్దీన్ ఖాన్ వారసులు ఒక వర్గం కాగా, అబ్దుల్ సలాం భార్య రహీమున్నీసా బేగం వారసులు, నవాబ్ మొయినుద్దౌలా బహదూర్ భార్య రహీమున్నీసా వారసులు మరో రెండు వర్గాలుగా దావా వేశారు. ఈ వ్యవహారంపై గతంలో ల్యాండ్ గ్రాబింగ్ కోర్టు విచారణ జరిపి ప్రైవేటు వ్యక్తులను భూకబ్జాదారులుగా ప్రకటించింది. హైకోర్టు కూడా దీనిని సమర్థించింది. పహాణీల్లో అక్రమంగా పేర్లు చేర్చినంత మాత్రాన, నిజాం ఫర్మాన్ చూపినంత మాత్రాన యాజమాన్య హక్కులు రావని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఈ భూములు ఇప్పటికే హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హుడా)కి బదిలీ అయిన విషయాన్ని తీర్పులో ప్రస్తావించింది. అత్యంత విలువైన ప్రభుత్వ భూములను కాజేసేందుకు ప్రైవేటు వ్యక్తులు కుట్ర చేశారని స్పష్టం చేసింది.

సీఎం చొరవతో...: ప్రభుత్వం

మియాపూర్ భూ వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో విజయం లభించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఈ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపింది. సుప్రీంకోర్టు అప్పీళ్లను కొట్టివేయడంతో రూ.వేల కోట్ల విలువైన భూములపై ప్రభుత్వ హక్కుల పరిరక్షణకు కీలక ముందడుగు పడిందని చెప్పవచ్చు. ప్రభుత్వానికి అనుకూలమైన తీర్పు వెలువడటం పట్ల హెచ్ఎండీఏ, మున్సిపల్, రెవెన్యూ వర్గాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశాయి.

పీఓటీ భూములపై కన్నేసిన కబ్జా కోర్లు.!

రికార్డుల్లో సర్కారు భూమి.. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో బంది!

అక్రమార్కుల ఆగడాలు రాత్రికి రాత్రే ప్రీకాస్ట్ ప్రహరీలు..

ఎకరా రూ.4 కోట్లకు చేరడంతో అక్రమార్కుల కన్ను..

జరిగేదంతా అధికారుల కనుసన్నల్లోనేనా?

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 29 ప్రజాజ్యోతి: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిసర ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు రావడంతో విలువైన ప్రభుత్వ, పీఓటీ భూములకు రక్షణ లేకుండా పోతోంది. ఒకప్పుడు పేదలకు జీవనోపాధి కల్పించిన లావణీ పట్టా భూములు, నిబంధనల ఉల్లంఘనతో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న స్థలాలు, ఇప్పుడు అక్రమార్కుల చేతుల్లో శరవేగంగా చేతులు మారుతున్నాయి. కోట్లలో పలుకుతున్న మార్కెట్ విలువను ఆసరాగా చేసుకుని, ప్రభుత్వ పరిధిలోని పీఓటీ భూములను సైతం పట్టా భూములంటూ నమ్మించి విక్రయాలు సాగిస్తున్న వ్యవహారం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

రికార్డుల్లో 'పీఓటీ'.. క్షేత్రస్థాయిలో ప్రీకాస్ట్ ప్రహరీలు!

ఇబ్రహీంపట్నం మండలం రాందాస్‌పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 86లో మొత్తం 24 ఎకరాల 21 గుంటల లావణీ పట్టా భూమి ఉంది.

ప్రజలకు పోలీసు సేవలను చేరవేయడమే సురక్ష లక్ష్యం

సాంకేతికతతో మారుతున్న సమాచార వ్యవస్థ

పోలీసు వ్యవస్థలోని త్యాగాలు, సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: డిజిపి సి.వి. ఆనంద్

స్థానిక భాషపై పట్టు ఉంటేనే ప్రజలతో మెరుగైన అనుసంధానం

ప్రాంతీయ యాసలు, భాషా వైవిధ్యమే ప్రత్యేకత

'సురక్ష' దిన పత్రిక ప్రథమ వార్షికోత్సవంలో డిజిపి సి.వి. ఆనంద్

పెరటి కోళ్ల పెంపకం వల్ల గ్రామీణ కుటుంబాలకు ఆదాయం సమకూర్చే మార్గం

పీవీఎన్ఆర్ వైద్య కళాశాల విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్

పివిఎన్ఆర్ పశు వైద్య కళాశాలలో పెరటి కోళ్ల పెంపకంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన 33 మంది మహిళలకు, యువకులకు శిక్షణ

డంపింగ్ యార్డ్ తరలింపుపై బీజేపీ వైఖరిని స్పష్టం చేయాలి

రాజకీయ లబ్ధి కోసమే ఈటల పాదయాత్ర -సమస్య పరిష్కారం పై చిత్తశుద్ధి ఏదీ?

తోటకూర వజ్రేష్ యాదవ్

డంపింగ్ యార్డ్ తరలింపుపై బీజేపీ వైఖరిని స్పష్టం చేయాలి

రాజకీయ లబ్ధి కోసమే ఈటల పాదయాత్ర -సమస్య పరిష్కారం పై చిత్తశుద్ధి ఏదీ?

తోటకూర వజ్రెష్ యాదవ్

ఉప్పల్, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి): జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపుపై బీజేపీ తన వైఖరి ని స్పష్టంగా తెలియజేయాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం దమ్మాయిగూడలోని తిరుమల గార్డెన్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడిగా గెలిచిన ఈటల రాజేందర్ జవహర్‌నగర్ ప్రజలకు డంపింగ్ యార్డ్ కాలుష్యం నుంచి విముక్తి కల్పించాల్సింది పోయి, రాజకీయ ప్రయోజనాల కోసమే పాదయాత్రలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో రాష్ట్ర మంత్రి గా పనిచేసిన సమయం లో డంపింగ్ యార్డ్ తరలింపు పై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఏళ్లుగా కాలుష్యం తో ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటి వరకు ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉందని పేర్కొంటూ,కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు, సహకారం తీసుకురావాల్సిన బాధ్యత ఎంపీగా ఈటల రాజేందర్‌పై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సింది పోయి కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం ఎందుకని నిలదీశారు. జవహర్‌నగర్ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ డంపింగ్ యార్డ్ తరలింపుపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని కోరారు. రాజకీయ విమర్శలకు పరిమితం

కాకుండా సమస్య పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని తోటకూర వజ్రెష్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ సభ్యులు, మేడ్చల్ నియోజక వర్గం డివిజన్ల అధ్యక్షులు మున్సిపాలిటీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు మాజీ ప్రజా ప్రతినిధులు,

రూ.3.13 కోట్లతో చేపడుతున్న రోడ్డు పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి): ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా వాసవి శివనగర్ వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో రూ.3 కోట్ల 13 లక్షల వ్యయంతో చేపడుతున్న రోడ్డు పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు పనులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.
ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన రహదారులు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

ఉమ్మడి చిలుక నగర్ డివిజన్లో 49.75 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అభివృద్ధిలో దూసుకుపోతున్న ఉమ్మడి చిలికానగర్ డివిజన్

ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): ఉమ్మడి చిలుక నగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బీరప్ప గడ్డ డివిజన్లోని ఇంద్రానగర్ కాలనీలో సిసి రోడ్డుకు శంకుస్థాపన ... సాయిరాం నగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్ లో పెండింగ్ పనుల కు శంకుస్థాపన ...
చిల్కానగర్ డివిజన్లోని ఆదర్శ నగర్ కాలనీలో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ కు శంకుస్థాపన అదేవిధంగా చిలకానగర్ బొడ్రాయి వెనకాల వీధిలో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి చిల్కానగర్ డివిజన్లో అభివృద్ధి పనులకు కొట్టినన్ని కొబ్బరికాయలు నియోజకవర్గంలో ఏ డివిజన్లో కొట్టలేదని చిల్కానగర్ మరియు బీరప్ప గడ్డ డివిజన్లో అభివృద్ధి పనులకు నిధులు నిర్విరామంగా వెచ్చిస్తున్నామని కాలనీలను బస్తీలను ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు, మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా

ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులతో సమన్వయం అవుతూ అభివృద్ధి పనులకు బాటలు వేస్తున్నారని అన్నారు, వారు నిరంతరం ప్రజలలో ఉంటూ అనునిత్యం ప్రజల కోసం బస్తీల కాలనీలో అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని వారిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు.
మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్లో ఇప్పటివరకు సుమారు 85% పనులు పూర్తి చేశామని ఇంకా మిగతా పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ద్వారా నిధులు వెచ్చిస్తున్నామని దశలవారీగా మిగతా పనులన్నీ కూడా ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని చిల్కానగర్ డివిజన్ కు పెద్ద ఎత్తున నిధులు కేటాయించే విషయంలో సహకరిస్తున్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు

కృతజ్ఞతలు తెలుపుతూ నియోజకవర్గంలో ఎక్కడా జరగని విధంగా చిలికానగర్ డివిజన్ అభివృద్ధి జరుగుతుందని తెలుపుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గానికి తెచ్చిన నిధులు ఎవరు కూడా ఇప్పటివరకు తేలేదని మరి మునుముందు కూడా ఎవరు కూడా ఇన్ని నిధులు నియోజకవర్గానికి తేలేరని వారు నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజల యోగ క్షేమాల గురించి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఇలాంటి ఎమ్మెల్యే ఉప్పల్ నియోజకవర్గానికి దొరికినందుకు ఉప్పల్ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ అదృష్టవంతులని కొనియాడారు.కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ బీరప్పరెడ్డి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు కాలనీ అసోసియేషన్ సభ్యులు మొదలగు వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీ సిద్ది వినాయక మిల్క్ ప్రొడక్ట్స్ నూతన షాప్ ప్రారంభోత్సవం

అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంగతుర్తి రవి
రామకృష్ణ ఆహ్వానం మేరకు శ్రీ సిద్ది వినాయక మిల్క్ ప్రొడక్ట్స్ నూతన షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభమైన శ్రీ సిద్ది వినాయక మిల్క్ ప్రొడక్ట్స్ వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని, ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని తుంగతుర్తి రవి ఆకాంక్షించారు. నూతన వ్యాపార ప్రారంభం యజమానులకు సుఖసంతోషాలు, ఆర్థికాభివృద్ధి, మరిన్ని విజయాలు అందించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్, జయందర్,మణిరం నాయక్,కర్రె బలరాం నాగరాజు, పంగ రాజు, గన్ను నాయక్,వినోద్, భరత్ మరియు వారి బంధుమిత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

బోగస్ ధ్రువపత్రాలు సమర్పిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

ఓటరు నమోదు ప్రక్రియలో అక్రమాలకు తావు లేకుండా చూడాలి

రాజేంద్రనగర్ ఆర్డీఓ, తహసీల్దార్లు, శంషాబాద్ మున్సిపల్ అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశాలు

రాజేంద్రనగర్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం, శంషాబాద్ మున్సిపల్ కార్యాలయాలను సందర్శించారు. మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా దరఖాస్తుదారులు సమర్పించిన ఫారం-18లు, డిగ్రీ సర్టిఫికెట్లు, ఇతర విద్యార్హత ధ్రువపత్రాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర

ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం సమర్పించిన ప్రతి ఫారం-18లోని వివరాలను, జత చేసిన ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటి ప్రామాణికతను నిర్ధారించాలని సూచించారు. దరఖాస్తుదారుల విద్యార్హతలు, డిగ్రీ సర్టిఫికెట్లు, ఇతర సంబంధిత పత్రాలను నిశితంగా పరిశీలించాలని రాజేంద్రనగర్ ఆర్డీఓ, రాజేంద్రనగర్ మరియు శంషాబాద్ తహసీల్దార్లు, శంషాబాద్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించారు.ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించాలని, సమర్పించిన ధ్రువపత్రాలు నిజమైనవా, సంబంధిత దరఖాస్తుదారులకు చెందినవా అనే విషయాలను నిర్ధారించాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల్లో పొందుపరిచిన వివరాలు, విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాల మధ్య ఏవైనా వ్యత్యాసాలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి, అవసరమైన ధ్రువీకరణ చేపట్టాలని సూచించారు.

ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.ఎవరైనా దరఖాస్తుదారులు నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు, బోగస్ ధ్రువపత్రాలు లేదా ఇతర తప్పుడు పత్రాలను సమర్పించి ఓటరు నమోదుకు ప్రయత్నించినట్లు గుర్తిస్తే, అటువంటి వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా ధ్రువీకరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్, తహసీల్దార్ రాములు, శంషాబాద్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, శంషాబాద్ తహసీల్దార్ అమరలింగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం

సినీ నటుడు హీరో సుమన్

చిర్ర కపిల్ మౌర్య,చిర్ర అకిల్ లకు బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు అందజేసిన సినీ నటుడు సుమన్

కరాటేలో మల్లాపూర్ విద్యార్థుల ప్రతిభ.. అభినందించిన గ్రామస్తులు

కొత్తూరు అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) కరాటే ఆత్మరక్షణ కోసం ఎంతో ఉపయోగపడుతుందని సినీ నటుడు హీరో సుమన్ అన్నారు.విక్టరీ సూటోఖన్ కరాటే అసోసియేషన్ ఇండియా వారి ఆధ్వర్యంలో చర్లపల్లిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ నటుడు హీరో సుమన్ హాజరై కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన చిర్ర కపిల్ మౌర్య,చిర్ర అకిల్ లకు బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు హీరో సుమన్ చేతుల మీదగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కరాటేతో ఆత్మరక్షణతోపాటు శరీర దారుఢ్యం,మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని ఆయన చెప్పారు.అనంతరం చిర్ర కపిల్ మౌర్య,చిర్ర అకిల్ లను గ్రామస్తులు అభినందించారు.

నివాస ప్రాంతంలో భారీగా టపాసుల అక్రమ నిల్వ.. ఇద్దరి అరెస్ట్

భద్రతా ప్రమాణాలు బేఖాతరు..

100 కిలోల బాణసంచా స్వాధీనం.

మేడిపల్లి (ప్రజా జ్యోతి) : నివాస ప్రాంతంలో ఎలాంటి భద్రతా చర్యలు పాటించకుండా భారీ మొత్తంలో టపాసులను నిల్వ ఉంచిన ఇద్దరు వ్యక్తులను మేడిపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. కాచవాని సింగారంలోని జయశంకర్ విగ్రహం సమీపంలో గురువారం ఉదయం నిర్వహించిన తనిఖీల్లో సుమారు 100 కిలోల బాణసంచాను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బంది, పంచ సాక్షులతో కలిసి సదరు ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 58 పెట్టెలు, ఇతర ప్యాకెట్లలో భద్రతా ప్రమాణాలు పాటించకుండా నిల్వ ఉంచిన వివిధ రకాల టపాసులను గుర్తించారు.ఈ ఘటనలో కాచవాని సింగారానికి చెందిన ఏలగందుల స్వామి (31), ఉప్పల్‌లోని దేవేందర్ నగర్ కాలనీకి చెందిన జక్కుల శ్రీనివాస్ (36)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పంచనామా నిర్వహించి బాణసంచాను స్వాధీనం చేసుకున్న అనంతరం ఇద్దరినీ పోలీస్ స్టేషన్‌కు తరలించి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. నివాస ప్రాంతాల్లో అనుమతులు లేకుండా బాణసంచా నిల్వ చేయడం ప్రమాదకరమని పోలీసులు హెచ్చరించారు. అగ్నిప్రమాదాలు, ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు నిబంధనలు, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనుమానాస్పద నిల్వలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ కళాకారుల హక్కుల సాధనే లక్ష్యంగా తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ

కళాకారుల అభ్యున్నతికి ఇండస్ట్రీ కృషి.. సిరిసిల్ల వేదికగా ప్రభుత్వానికి వినతి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29(ప్రజా జ్యోతి) తెలంగాణ కళాకారుల అభ్యున్నతి, హక్కుల సాధనే లక్ష్యంగా తెలంగాణ ఫోక్ అసోసియేషన్, తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఏర్పాటయ్యాయని తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ అధ్యక్షుడు పత్తిపాటి రమణాకర్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క తెలిపారు గురువారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నవంబర్ 3వ తేదీన సిరిసిల్ల పట్టణ కేంద్రంలో తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో తెలంగాణ ఫోక్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకల్లో తెలంగాణలోని అన్ని జిల్లాలకు చెందిన కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ కళాకారుల జీవితాల్లో ఆశించిన మార్పు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారులను కేవలం కార్మికులుగా మాత్రమే కాకుండా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే సాంస్కృతిక ప్రతినిధులుగా గుర్తించాలని కోరారు. తెలుగు సినీ పరిశ్రమ తరహాలో తెలంగాణ కళాకారుల కోసం ప్రత్యేకంగా తెలంగాణ ఫోక్ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళాకారులకు సంక్షేమ పథకాలు కల్పించాలి తెలంగాణలో కళనే నమ్ముకుని జీవనం సాగిస్తున్న కళాకారులను ప్రభుత్వం గుర్తించి వారికి సామాజిక భద్రత కల్పించాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. అర్హులైన కళాకారులకు నెలవారీ పెన్షన్ సదుపాయం కల్పించాలి. నిరుపేద కళాకారులకు ఇళ్ల స్థలాలు, గృహ వసతి కల్పించాలి కళాకారుల ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలి. నిరుపేద కళాకారుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి కళాకారుల సంక్షేమం కోసం ప్రత్యేక విధానాలను రూపొందించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి. తెలంగాణ సంస్కృతిలో కళాకారుల పాత్ర ఎంతో కీలకమని, వారి జీవనోపాధి, సంక్షేమం, భవిష్యత్తుపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.కళాకారుల ఐక్యతతోనే హక్కుల సాధన రాబోయే రోజుల్లో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో తెలంగాణ ఫోక్ అసోసియేషన్, తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కళాకారుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వానికి చేరే వరకు ఐక్యంగా నిరంతర పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.తెలంగాణలోని కళాకారులందరికీ తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ సభ్యత్వం కల్పించేందుకు కృషి చేస్తున్నామని, 24 క్రాఫ్ట్‌లకు చెందిన కళాకారులందరూ తెలంగాణ ఫోక్ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. కళాకారులంతా ఐక్యంగా ఉంటే తమ హక్కులను సాధించుకోవచ్చని, వారి సంక్షేమం కోసం తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ నిరంతరం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ కార్యవర్గ సభ్యులు, గౌరవ సలహాదారు దరువు అంజన్న, అభినయ శ్రీనివాస్, గజ్వేల్ వేణు, కోదారి శ్రీనివాస్, మల్లిక్ తేజ, జ్ఞానేశ్వర్, కోడం సంతోష్, ఘనశ్యామ్, వస్పరి విష్ణు, సంతోష్, బోడ చంద్రప్రకాష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

దుబాయిలో బతుకమ్మ - దసరా సంబరాలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29(ప్రజా జ్యోతి) ప్రభుత్వ బాషా సంస్కృతిక శాఖ సౌజన్యం తో మార్మోగిన బతుకమ్మ ఆటా పాట.మాట పాటలతో దుమ్ములేపిన దరువు ఎల్లన్న దుబాయ్ లోని "వుడ్ లెం" స్కూల్ ఆవరణలో తెలంగాణ ఆడబిడ్డలు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు, పెద్ద ఎత్తున బతుకమ్మ ను పేర్చి పల్లెపాటలు ఆలపించారు..తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు ఎన్నారై అడ్వైజర్ బోర్డు మెంబర్ నంగి దేవేందర్ రెడ్డి గారి సారథ్యంలో మరియు ఎన్ఆర్ఐ అడ్వైజర్ బోర్డు మెంబర్ సత్యం గౌడ్ పర్యవేక్షణలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాలరాజ్ గౌడ్ నేతృత్వంలో దుబాయ్ లో బతుకమ్మ పండుగ మరియు దసరా పండుగలు అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉమెన్ కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద , మాజీ ఉమెన్ కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి , తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎర్రబెల్లి స్వర్ణ, న్ ఆర్ ఐ అడ్వైసరి బోర్డు మెంబెర్ నంగి దేవేందర్ రెడ్డి మరియు బాషా సాంస్కృతిక శాఖ ప్రభుత్వ సలహా మండలి సభ్యులు డా. దరువు ఎల్లన్న పాల్గొన్నారు,దుమ్ము లేపిన ఆట పాటలు డా దరువు ఎల్లన్న (బాషా సంస్కృతిక శాఖ సలహామండలి సభ్యులు) సాంస్కృతిక సారధి కళాకారులు,మా పల్లె శంకర్, సోని యాదర్ల, సోని పటేల్ తదితరులు పాల్గొని కన్నుల పండుగలాగా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ఆట పాటలతో వేదిక కొత్త వన్నె సంతరించుకుంది.. ఒగ్గు డోలు చెప్పుళ్లతో.. డప్పుల దరువులతో సభా ప్రాంగానం అంత మారుమోగిపోయింది. చెప్పట్లతో బతుకమ్మలు ఆడుతు ఆడ పడుచులు సంబురపడ్డారు..ఈ కార్యక్రమానికి దుబాయి కాన్సిలేట్ జనరల్ అంకిత వాక్కెకర్ ,ప్రత్యేక ఆహ్వానితురాలుగా పాల్గొని బతుకమ్మ ఆడుతు...మురిసిపోయారు ఆకట్టుకున్న అతిథుల ప్రసంగాలు తెలంగాణ నుండి ముఖ్య అతిథి పాల్గొన్న నేరెళ్ల శారద గారు మాట్లాడుతూ.. ప్రపంచంలో అన్ని దేవుళ్ళను పువ్వులతో కొలిస్తే పువ్వులని దేవుళ్ళుగా కొలిచే గొప్ప సంస్కృతి తెలంగాణకే దక్కిందని, ఉన్న ఊరును వదిలేసి దుబాయ్ కి వచ్చిన బిడ్డలందరూ వారి సొంత సంస్కృతిని సాంప్రదాయాలను మరచిపోకుండా బతుకమ్మ పండుగను ఇంత ఘనంగా నిర్వహించడం మాటల్లో చెప్పలేని ఆనందం కలుగుతుందని కార్యక్రమాన్ని నిర్వాహకులను కొనియాడారు. బండ్రు శోభారాణి మాట్లాడుతూ ఉద్యమాల గడ్డ తెలంగాణ నుండి పొట్ట చేత పట్టుకొని వచ్చిన బిడ్డలు ఇవాళ గొప్ప స్థాయిలో ఎదిగి తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను విస్తరింప చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నందుకు గర్వంగా ఉందని తెలియజేశారు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గారు మాట్లాడుతూ మొదటిసారి నేను విదేశాల్లో బతుకమ్మకు హాజరు కావడం కానీ ఇది విదేశాల్లో జరుగుతున్నట్టు లేదు తెలంగాణ గడ్డమీదనే బతుకమ్మ సంబరాలు జరుగుతున్నంత ఆనందంగా ఉందని తెలియజేశారు, ఎన్ఆర్ఐ అడ్వైజరీ బోర్డు మెంబర్ నంగి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గల్ఫ్ కార్మికుల కష్టాలు కన్నీళ్లు గత కొన్ని సంవత్సరాలుగా నాకు స్వయంగా తెలుసు అంటూ వారి కష్టాలను చూసి కన్నీళ్లను తుడిచే నాయకుడిగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం దుబాయ్ లో ఉంటున్న తెలంగాణ బిడ్డలు దురదృష్టవశాత్తు ఎవరు చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల మృత ధన సహాయాన్ని అందించడం గర్వకారణం అని నంగి దేవేందర్ రెడ్డి తెలియజేశారు అతి త్వరలో ఎన్నారైల కోసం గల్ఫ్ కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసే ప్రక్రియ వేగవంతం చేస్తున్నట్టు ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కవి గాయకుడు ఉస్మానియా విద్యార్థి ఉద్యమ నాయకుడు, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ ప్రభుత్వ సలహా మండలి సభ్యులు డాక్టర్ దరువు ఎల్లన్న మాట్లాడుతూ నాడు వలస కార్మికులు నేడు ప్రవాస భారతీయులు అని తెలంగాణ రాకముందు గల్ఫ్ కార్మికులు పడిన కష్టాల గురించి తాను రాసిన పాట ను పాడి వినిపించి భావోద్వేగానికి గురయ్యారు, ఇప్పుడిప్పుడే తెలంగాణ బిడ్డలు వ్యాపారవేత్తలుగా కంపెనీ యజమానులుగా న్యూ ఎంటర్ప్రెన్యూర్లుగా మారడం రాష్ట్రానికి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని గల్ఫ్ ప్రవాస భారతీయులను కొనియాడారు. దరువు ఎల్లన్న తన మాట పాటతో దుబాయ్ లో ఉంటున్న వారిని వారి సొంత ఇండ్లలో బతుకమ్మ ఆడుకుంటున్న ఆనందాన్ని కల్పించారు, సత్యం గౌడ్ మాట్లాడుతూ దుబాయ్ లో ఉంటున్న తెలంగాణ బిడ్డలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మేము అండగా ఉంటామని ఎవరికి ఏ కష్టం వచ్చినా మమ్మల్ని సంప్రదించవచ్చని గల్ఫ్ కార్మికులకు ప్రవాస తెలంగాణ బిడ్డలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుబాయ్ లో తెలంగాణ ప్రముఖులు తోట రామ్ కుమార్ , రామచంద్ర రెడ్డి రాధారపు సత్యం , ప్రియా సింగి రెడ్డి , హకీమ్ , రాజా శ్రీనివాస్ , సురేంద్ర పటేల్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ దసరా ఉత్సవాలని ఘనంగా నిర్వహించారు.

జాతీయ జర్నలిస్టుల పురస్కారం-2026 అందుకున్న దళిత్ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్

జర్నలిస్టుల సంక్షేమం కోసం చేసిన పోరాటాలకు జాతీయ గుర్తింపు

నందిగామ, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న దళిత్ జర్నలిస్ట్ ఫోరం (డిజెఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరులో నిర్వహించిన జాతీయ జర్నలిస్టుల పురస్కారాలు – 2026 ప్రదానోత్సవంలో ఆయనకు పురస్కారం అందించారు. ఫౌండేషన్ చైర్మన్ లీల కృష్ణ మోహన్ రావు, మాజీ డీఐజీ శ్రీనివాస్ చేతుల మీదుగా కాశపోగు జాన్ తో పాటు డిజెఎఫ్ ప్రధాన కార్యదర్శి అంకుర్ డేవిడ్, వర్కింగ్ కార్యదర్శి ధనుష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్ లు అవార్డులను అందుకున్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు, ప్రమాద బీమా, వృత్తిపరమైన భద్రత లాంటి అంశాలపై కాశపోగు జాన్ చేస్తున్న నిరంతర పోరాటాన్ని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.

జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం: కాశపోగు జాన్

ఈ సందర్భంగా కాశపోగు జాన్ మాట్లాడుతూ "జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నాం. జర్నలిస్టులకు న్యాయం జరగాలని, వారి హక్కులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాలు స్పందించాలి. ముఖ్యంగా అణగారిన వర్గాలకు చెందిన జర్నలిస్టులకు తగిన గుర్తింపు, గౌరవం లభించాలి" అని అన్నారు. సేవలకు దక్కిన జాతీయ గుర్తింపు ఈ పురస్కారం కేవలం వ్యక్తిగత విజయం కాదు, జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరికి దక్కిన ప్రోత్సాహం అని జర్నలిస్టు వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. డిజెఎఫ్ ద్వారా ఆయన చేస్తున్న కృషి యువ జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకం. ఈ అవార్డు రావడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తూ కాశపోగు జాన్ కు, ఇతర అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

మాధవ నగర్ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి

అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్

ఎల్బీనగర్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) మాధవ నగర్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ ఎప్పటికప్పుడు స్పందిస్తూ తనవంతు కృషి చేస్తున్నారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, సీసీ రోడ్లు, విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్తూ వాటి పరిష్కారానికి నిరంతరం ప్రయత్నిస్తున్నారు.కాలనీ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ అభివృద్ధి కోసం అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న గోపాల్ ముదిరాజ్ సేవలను స్థానికులు అభినందిస్తున్నారు. కాలనీలో మౌలిక వసతులు మరింత మెరుగుపడేలా అధికారులు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్‌కు కాలనీవాసుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

మల్కాజిగిరి టీడీపీ నేత గద్దె విజయ్ డిమాండ్

ఎల్బీనగర్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని మల్కాజిగిరి టీడీపీ ఆడ్‌హక్ కమిటీ సభ్యుడు, బీఎన్ రెడ్డి టీడీపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయ్ డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సర్టిఫికెట్ల జారీలోనూ సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలు విడుదల చేయడంతో పాటు, అర్హులైన విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

చిలకనగర్ చౌరస్తాలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన సదస్సు

ఉప్పల్,అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి): చిలుక నగర్ చౌరస్తాలో గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదులి అవగాహన సదస్సు ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అర్హులైన ఓటర్లకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలంటే అర్హులైన ప్రతి ఒక్కరూ ముందుగా ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. అర్హత కలిగిన వారు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైన పత్రాలతో ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.ముఖ్యంగా, ఓటరు నమోదు చేసుకోవడానికి చివరి తేదీ నవంబర్ 6వ తేదీ అని, ఆ గడువులోపే అర్హులైన ప్రతి ఒక్కరూ తమ దరఖాస్తులను సమర్పించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి అర్హుడికి భాగస్వామ్యం ఉండాలని, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా ముందస్తుగా నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ లో తరలించాలి

బిజెపి సీనియర్ నాయకులు పోతగోని గోపాల్ గౌడ్

ఉప్పల్ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి ప్రపంచంలోనే 4వ అతిపెద్ద జవహర్ నగర్ డంపింగ్ యార్డును తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజిగి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాదయాత్రలో బిజెపి సీనియర్ నాయకులు పోతగోని గోపాల్ గౌడ్ పాల్గొన్నారు

పీఓటీ భూములపై కన్నేసిన కబ్జా కోర్లు..!

రికార్డుల్లో సర్కారు భూమి.. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో బంది!

అక్రమార్కుల ఆగడాలు రాత్రికి రాత్రే ప్రీకాస్ట్ ప్రహరీలు..

ఎకరా రూ.4 కోట్లకు చేరడంతో అక్రమార్కుల కన్ను.. జరిగేదంతా అధికారుల కనుసన్నల్లోనేనా?

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 29 ప్రజాజ్యోతి: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిసర ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు రావడంతో విలువైన ప్రభుత్వ, పీఓటీ భూములకు రక్షణ లేకుండా పోతోంది. ఒకప్పుడు పేదలకు జీవనోపాధి కల్పించిన లావణీ పట్టా భూములు, నిబంధనల ఉల్లంఘనతో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న స్థలాలు, ఇప్పుడు అక్రమార్కుల చేతుల్లో శరవేగంగా చేతులు మారుతున్నాయి. కోట్లలో పలుకుతున్న మార్కెట్ విలువను ఆసరాగా చేసుకుని, ప్రభుత్వ పరిధిలోని పీఓటీ భూములను సైతం పట్టా భూములంటూ నమ్మించి విక్రయాలు సాగిస్తున్న వ్యవహారం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది. రికార్డుల్లో 'పీఓటీ'.. క్షేత్రస్థాయిలో ప్రీకాస్ట్ ప్రహరీలు!

ఇబ్రహీంపట్నం మండలం రాందాస్‌పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 86లో మొత్తం 24 ఎకరాల 21 గుంటల లావణీ పట్టా భూమి ఉంది. ఇందులో నిబంధనల ఉల్లంఘన జరిగిన కారణంగా సబ్ డివిజన్లు 86/3, 86/4, 86/7, 86/22, 86/23, 86/31, 86/37 లను రెవెన్యూ అధికారులు గతంలోనే పీఓటీ యాక్ట్ 1977 కింద ప్రభుత్వ స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా 86/3, 86/31 తదితర బిట్లను సర్కారు పరం చేసినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి.. అలాగే సర్వే నంబర్ 41/పార్ట్ పరిధిలో దాదాపు 1200 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో ఉన్న పట్టా భూమికి ఆనుకుని రోడ్డుకు తూర్పు, ఉత్తర దిశల్లో సుమారు 10 ఎకరాల పీఓటీ భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఎకరా మార్కెట్ విలువ దాదాపు రూ.4 కోట్ల పైమాటే. అయితే ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఈ స్థలాల్లో ఎక్కడా "ఇది ప్రభుత్వ భూమి – అతిక్రమిస్తే చర్యలు తప్పవు" అన్న సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం అక్రమార్కులకు వరంగా మారింది. దీనిని అదనుగా చూసుకుని పీఓటీ స్థలాల చుట్టూ రాత్రికి రాత్రే ప్రీకాస్ట్ ప్రహరీలు నిర్మించి, పక్కనే ఉన్న పట్టా భూముల ముసుగులో కలిపేసి రిసార్టులు, వెంచర్లకు దారులు తీస్తున్నారని, క్రయవిక్రయాలు సాగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు తెలియనట్లు ఉండిపోవడంలో అర్థం ఏమిటి? ఒకవైపు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూముల సమగ్ర సర్వేలు, రికార్డుల ప్రక్షాళన చేపడుతుంటే.. క్షేత్రస్థాయిలో డేగలు కోడిపిల్లలను తన్నుకుపోయినట్లుగా, ప్రభుత్వ ఆస్తులు మాయమవడం గమనార్హం. ప్రభుత్వ ఆధీనంలోని భూముల్లో కొత్తగా ప్రహరీలు నిర్మిస్తుంటే స్థానిక రెవెన్యూ, అధికార యంత్రాంగం దృష్టికి రాలేదా? తెలిసీ తెలియనట్లు ఉండిపోవడంలో అర్థం ఏమిటి?

అక్రమార్కులతో లోపాయికారీ ఒప్పందాలు ఏమైనా సాగుతున్నాయా? అనే ప్రశ్న ప్రజలలో ఉత్పన్నమవుతుంది. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టేలా సాగుతున్న ఈ భూ వ్యవహారాలపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని, ప్రభుత్వ భూముల్లో అధికారిక సూచిక బోర్డులు నాటి కబ్జాలను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

శ్రీ చైతన్య కళాశాల హాస్టల్‌లో దారుణం..

ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి

బాధిత విద్యార్థికి న్యాయం చేయాలి- ఎస్ఎఫ్ఐ

మేడిపల్లి(ప్రజా జ్యోతి) :మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల హాస్టల్‌లో విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో ఇంటర్ విద్యార్థి తీవ్రంగా గాయపడి విద్యార్థికి న్యాయం చేసి కళాశాల యాజమాన్యంపై కేసులు నమోదు చెయ్యాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు అవినాష్ ,కార్తీక్ లు డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే బోడుప్పల్ లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల హాస్టల్ రూంలో నలుగురు విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో అనుదిప్ (17)అనే విద్యార్థి తలకు బలమైన గాయాలు కలిగిన ఆ విద్యార్థి ప్రస్తుతం ప్రాణాపాయం స్థితిలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

కళాశాల హాస్టల్ లో ఏం జరిగింది...

బుధవారం రాత్రి కళాశాల హాస్టల్ గదిలో నలుగురు విద్యార్థుల మధ్య వాగ్వాదం మొదలైంది. అది క్రమంగా ఘర్షణగా మారడంతో ఇంటర్ రెండో సంవత్సరం ఎంపీసీ విద్యార్థి కందుల అనుదీప్ (17) తలకు తీవ్ర గాయాలు కలిగాయి. గాయాలతో అతడు స్పృహ తప్పి కింద పడిపోయాడు.ఘటన విషయం తెలుసుకున్న కళాశాల యాజమాన్యం అనుదీప్ వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు అతడిని ఐసీయూలో చేర్చి చికిత్స అందిస్తున్నారుఅతడి పరిస్థితివిషమంగా ఉందని సమాచారం.

ఘర్షణకు కారణం

విద్యార్థుల మధ్య డబ్బు విషయమై తలెత్తిన వివాదమే ఈ ఘర్షణకు కారణమని ప్రాథమిక సమాచారం. గాయపడిన విద్యార్థి సహచరులే అనూప్‌పై దాడికి పాల్పడినట్లు తెలిపారు. అయితే దాడిలో ఎవరికి ఎంతవరకు ప్రమేయం ఉందనే అంశంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది.పండుగ సెలవుల తర్వాత కళాశాలకు తిరిగి వచ్చిన మరుసటి రోజే ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనతో హాస్టల్‌లో విద్యార్థుల పర్యవేక్షణ, భద్రతా ఏర్పాట్లపై తీవ్ర ప్రశ్నలుతలెత్తాయి.

పోలీసుల దర్యాప్తు

ఘటన సమాచారం అందుకున్న మేడిపల్లి పోలీసులు ఆస్పత్రికి ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మేడిపల్లి సీఐ డి. జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

ఘటనకు గల నిజమైన కారణాలు,నిందితుల గుర్తింపు,హాస్టల్ యాజమాన్యం సకాలంలో పోలీసులకు సమాచారం ఇవ్వలేదనే అంశాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

కుటుంబ సభ్యుల ఆందోళన

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన అనూప్ తల్లిదండ్రులు మానస, శ్రీనివాస్ దంపతులు కుమారుడి పరిస్థితిపై తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వారు ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కళాశాల యాజమాన్యంపై బాధ్యత నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటన తర్వాత హాస్టళ్లలో విద్యార్థుల భద్రత, రాత్రివేళల పర్యవేక్షణవివాదాలను వెంటనే గుర్తించే విధానాలపై కళాశాల యాజమాన్యాలు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు కళాశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్,కౌశిక్,సాయిబాబు,అక్షయ్,
అజయ్,ఈశ్వర్,జస్వంత్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, టీఆర్ఎస్వీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకం వల్ల గ్రామీణ కుటుంబాలకు ఆదాయం సమకూర్చే మార్గం

పీవీఎన్ఆర్ వైద్య కళాశాల విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్

పివిఎన్ఆర్ పశు వైద్య కళాశాలలో పెరటి కోళ్ల పెంపకంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన 33 మంది మహిళలకు, యువకులకు శిక్షణ



రాజేంద్రనగర్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) పెరటి కోళ్ల పెంపకం వల్ల గ్రామీణ కుటుంబాలకు ఆదాయం సమకూర్చే మార్గం అని పీవీఎన్ఆర్ వైద్య కళాశాల విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయంలోని విస్తరణ విభాగం, రైతు శిక్షణ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పెంపకం' అనే అంశంపై నిర్వహించిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం విజయవంతంగా ముగిసింది. కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన విజయ వాహిని ఛారిటబుల్ ట్రస్ట్ సమన్వయంతో ఎంపిక చేసిన సుమారు 33 మంది ఎస్సీ, ఎస్టీ మహిళా యువ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లకు ఈ శిక్షణ అందించారు. అనంతరం శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ధ్రువపత్రాలను అందజేశారు.

ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ విస్తరణ విభాగ సంచాలకులు డాక్టర్ ఎం. కిషన్ కుమార్ మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకాన్ని చేపట్టడం గ్రామీణ కుటుంబాలకు ఆదాయాన్ని సమకూర్చే మంచి మార్గమని పేర్కొన్నారు. శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా గ్రామీణ మహిళలు తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయాన్ని పొందవచ్చని, తద్వారా కుటుంబ ఆర్థిక స్థితిగతులు మెరుగుపడటంతో పాటు పోషకాహార భద్రత కూడా లభిస్తుందని తెలిపారు.పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి. మాధురి మాట్లాడుతూ గ్రామీణ మహిళలు నూతన నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించడానికి ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కోళ్ల విభాగానికి చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ దైద కృష్ణ, డాక్టర్ అనిల్ పవన్, డాక్టర్ శ్రీలత , డాక్టర్ పురుషోత్తం, తదితరులు శిక్షణార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మేలైన కోళ్ల జాతుల ఎంపిక, ఆధునిక పెంపకం పద్ధతులు, దాణా తయారీ, వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత, జీవభద్రతా చర్యలు తదితర అంశాలపై సైద్ధాంతిక అవగాహనతో పాటు ఆచరణాత్మక శిక్షణ అందించారు.శిక్షణలో నేర్చుకున్న శాస్త్రీయ పద్ధతులను అనుసరించి సొంతంగా పెరటి కోళ్ల పెంపకం యూనిట్లను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదగడంతో పాటు, తమ గ్రామాల్లోని ఇతర రైతులకు కూడా ఈ పద్ధతులపై అవగాహన కల్పిస్తామని శిక్షణార్థులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని రైతు శిక్షణ కేంద్రం అధికారిణి డాక్టర్ పి. అమరేశ్వరి మరియు డా.సి.రామకృష్ణ సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు.

కాప్రా సర్కిల్ కాలనీల సర్వతో ముఖాభివృద్ధికై రాజీలేని కృషిని కొనసాగిస్తాం

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్,అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి): కాప్రా సర్కిల్ పరిధిలోని కాలనీ లలో పాత భూగర్భ మురుగు నీటి పైప్ లైన్ల స్థానంలో కొత్తగా భూగర్భ మురుగునీటి కాలువల తో పాటుగా సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.
సర్కిల్ పరిధిలోని కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులు చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ల విషయమై గురువారం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు.శివ సాయి నగర్ లో మురుగునీటి, మంచినీటి పైప్లైన్ల నిర్మాణం సంబంధించి మెజర్మెంట్లు సిద్ధం చేయాలని జలమండలి ఉన్నతాధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాలనీల కుటుంబాలు, మహిళలు, సంక్షేమ సంఘాల ప్రతి విధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శంషాబాద్‌లో రూ.73 లక్షలతో రెండు పార్కుల అభివృద్ధి

118,119 శంషాబాద్, కొత్వాల్ గూడ డివిజన్‌లలో రెండు పార్కులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోన్ శంషాబాద్ సర్కిల్ 118 శంషాబాద్ డివిజన్, 119 కొత్వాల్ గూడ డివిజన్‌లలో నూతన అభివృద్ధి చేసిన రెండు పార్కుల కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.
సుమారు రూ.73.05 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా అభివృద్ధి చేసిన ఈ రెండు పార్కులను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, స్థానిక నాయకులు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు.దఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సుష్మా రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్,కొత్వాల్ గూడ డివిజన్ అధ్యక్షుడు బొబ్బిలి శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణేష్ గుప్తా,మైలారం సులోచన, మహేందర్ రెడ్డి, కరుణాకర్ గౌడ్,ప్రభాకర్,మేకల వెంకటేష్,సంజయ్ యాదవ్, మేరుగు సురేష్, జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.!

దుకాణ యజమానులకు సూచన

మున్సిపాలిటీలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహణ

ట్రాఫిక్ సిఐ మున్సిపల్ కమిషనర్

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 29 ప్రజాజ్యోతి: మున్సిపల్ పరిధిలో రోడ్డును ఆక్రమించి వేసుకున్న షెడ్లను, మున్సిపల్ ట్రాఫిక్ అధికారులు సంయుక్తంగా తొలగించడం జరిగింది. మున్సిపాలిటీలోని మంచాల్ రోడ్డులో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ దుకాణ యజమానులు రోడ్డు ఆక్రమిస్తూ ఏర్పాటుచేసిన సూచిక బోర్డులను షెడ్లను గురువారం ట్రాఫిక్ మున్సిపల్ అధికారులు సంయుక్తంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా తొలగించడం జరిగింది. దుకాణ యజమానులు ఇష్టారీతిలో దుకాణాల ముందు వారి యొక్క వస్తువులను పెట్టడంతో, ప్రజలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగా ప్రత్యేక దృష్టి సాధించాల్సి వచ్చిందని వారు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా రోడ్డున ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ట్రాఫిక్ సీఐ జితేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ తెలిపారు.

దేశం కోసం యువత నడుం బిగించాలి: ఎంపీ డీకే అరుణ

శేరిలింగంపల్లి,అక్టోబర్,29 (ప్రజాజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ లైబ్రరీ ఆడిటోరియంలో మేరా యువ భారత్ మహబూబ్‌నగర్, ఉద్భవ్ సేవా సంసద్ ఆధ్వర్యంలో యువ సంసాద్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలనే ఉద్దేశంతో 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ నినాదంతో పాటు ఎస్ఐఆర్'పై యువతకు అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ సదస్సును నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.దేశం కోసం యువత నడుం బిగించాలని, ఉన్నత చదువులపై ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.మత్తుకు బానిసై తమ అమూల్యమైన జీవితాలను చిత్తు చేసుకోవద్దని హితవు పలికారు.చాలా మంది ఎస్ఐఆర్ అంశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని, దీనిద్వారా అర్హులైన వాస్తవికులకు ఓటు హక్కు లభించి దేశ అభివృద్ధికి తోడ్పడుతుందని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ అనేది ఏ ఒక్క రాజకీయ పార్టీ కోసం కాదని, కేవలం దేశ భద్రత కోసం మాత్రమే పనిచేస్తుందని అవగాహన కల్పించారు.ఈ అవగాహన సదస్సులో పాలమూరు యూనివర్సిటీ వీసీ వీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ రమేశ్ బాబు,డీన్ మధుసూదన్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ సెల్ అధికారి డాక్టర్ ప్రవీణా పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా యువజన అధికారి కోటా నాయక్, జాతీయ యువజన అవార్డు గ్రహీత శివకుమార్, ఉద్భవ్ సేవా సంసద్ అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి,ప్రొఫెసర్ అర్జున్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్.!

యువత చైతన్యవంతంగా ఆలోచన చేయాలి

ద్యుయేట్లు తమ ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 29 ప్రజాజ్యోతి: మండలంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు జ్వరం అందుకుంది. యువతలో ఉత్సాహం.. స్వచ్ఛందంగా తరలివచ్చి ఓటు నమోదు చేసుకుంటున్నారు. బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకుల మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, ఇబ్రహీంపట్నం మండలంలో ఎలిమినేడు, తులే ఖాలన్ వివధా గ్రామలో సర్పంచ్ మంద యాదమ్మ, మాజి ఎంపీపీ ఉప సర్పంచ్ మంచిరెడ్డి ప్రతాప్ రెడ్డి, సామ అశ్వని రవీందర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఫారాలు అందజేసి యువత ఓటు నమోదు కార్యక్రమం నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గ్రామలో ఓటు నమోదు ప్రక్రియ జోరందుకుంది. పలువురు యువకులు, విద్యావంతులు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ ఓటును నమోదు చేసుకున్నారు. మాజీ ఎంపీపీ పి కృపేష్, పార్టీ అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు, బిఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ మాట్లాడుతూ... "యువత చైతన్యవంతంగా ఆలోచన చేయాలి. మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించేలా రాబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాల్సిన అవసరం ఉంది. గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగి సత్తు కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్లు కొంగర బీరప, మేడ్చల్ రాంరెడ్డి, బుట్టి నర్సింహా, బుట్టి బుగ రాములు, నౌను దేవరాజు, నర్సింహా, తోట్ల భాను, దండు ఆదర్శ్, గ్రామ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వ భరోసా

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌తో పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత

15 మంది లబ్ధిదారులకు రూ.15.01 లక్షల చెక్కుల పంపిణీ

మొయినాబాద్: అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మొయినాబాద్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల, మున్సిపాలిటీ పరిధిలోని 15 మంది లబ్ధిదారులకు ఈ పథకాల కింద మంజూరైన చెక్కులను ఆయన బుధవారం పంపిణీ చేశారు. మొత్తం రూ.15,01,740 విలువైన చెక్కులను అందజేశారు.

పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహాల సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఈ పథకాల ద్వారా అందే సహాయం వివాహ ఖర్చులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పేద కుటుంబాలకు అండగా నిలవడం, వారి ఆర్థిక ఇబ్బందులను తగ్గించడం సంక్షేమ పథకాల ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ సోనియా దర్శన్, మొయినాబాద్ తహసిల్దార్ గౌతమ్ కుమార్, యాదగిరి చారి, ఫిరంగి భాస్కర్, బాకారం వార్డు సభ్యులు, బంది అనిల్ ముదిరాజ్, దినేష్ రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు,

కాలనీ ముఖ ద్వారం ఏర్పాటుకు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ శ్రీకారం

కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ లకు కాలనీవాసుల కృతజ్ఞతలు

ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం: మంగమ్మ శివకుమార్

అబ్దుల్లాపూర్ మెట్టు/ అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) కాలనీల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న టీపీసీసీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ మరో అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని శ్రీ సూర్య సాయి నగర్ కాలనీలో ముఖ ద్వారం నిర్మాణ పనులను గురువారం తమ సొంత నిధులతో ప్రారంభించారు.కాలనీ అభివృద్ధిలో భాగంగా కమాన్ నిర్మాణం చేపట్టాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు కోరగా, వారి విజ్ఞప్తికి స్పందించిన మంగమ్మ శివకుమార్ వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ముందుకు వచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి, కాలనీల అభివృద్ధికి తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి, కాలనీల అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ప్రజలకు అవసరమైన పనుల్లో తనవంతు సహకారం అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.తమ విజ్ఞప్తికి స్పందించి సొంత నిధులతో కమాన్ నిర్మాణ పనులు ప్రారంభించిన మంగమ్మ శివకుమార్‌పై శ్రీ సూర్య సాయి నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కాలనీ అభివృద్ధికి సహకరించినందుకు ఆమెకు కృతజ్ఞతలు

తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు గుడ్ల అర్జున్, కాలనీ అధ్యక్షుడు వెంకటేశం, సుధీర్, శ్రవణ్, శ్రీధర్‌రెడ్డి, రణవీర్, శివ, సాయి, సంగమేశ్, కిరణ్, సతీష్‌రెడ్డి, తరుణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలాల జాబితాలో తలకొండపల్లికి చోటేది?

మా మండలాన్ని మినహాయించడం వెనుక ప్రభుత్వ ఉద్దేశం ఏమిటి?

తలకొండపల్లిని కరువు మండలంగా ప్రకటించాలి..రైతులకు న్యాయం చేయాలి

వెంకట్రావుపేట సర్పంచ్,బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్మడి మహేష్

తలకొండపల్లి,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 365 మండలాలను కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించినప్పటికీ, రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండలానికి జాబితాలో చోటు కల్పించకపోవడంపై వెంకట్రావుపేట సర్పంచ్,బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్మడి మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ఎల్‌నినో ప్రభావం,వర్షపాత లోటు,దీర్ఘకాలిక వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ రంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో తలకొండపల్లి మండలాన్ని ఎందుకు మినహాయించారో ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కరువు మండలాల ఎంపికకు ఏయే ప్రమాణాలను ప్రాతిపదికగా తీసుకున్నారు? తలకొండపల్లి మండలంలోని వర్షపాతం,భూగర్భ జలాలు,పంటల సాగు, దిగుబడులు,పంట నష్టాల వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారా? అని ప్రశ్నించారు. వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న రైతులు విత్తనాలు, ఎరువులు,పురుగుమందులు, సాగు ఖర్చుల కోసం పెట్టుబడులు పెడుతున్నారని, వర్షాభావ పరిస్థితులు,సాగునీటి కొరత వల్ల పంటలు దెబ్బతింటే రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తలకొండపల్లి మండలాన్ని కరువు ప్రభావిత మండలంగా ప్రకటించేందుకు ప్రభుత్వం తక్షణమే పునఃపరిశీలన చేపట్టాలని, అవసరమైతే అనుబంధ ఉత్తర్వుల ద్వారా మండలాన్ని జాబితాలో చేర్చాలని



కోరారు.అర్హులైన రైతులకు పంట నష్టపరిహారం, పంటల బీమా, ఇతర వ్యవసాయ సహాయ పథకాల ప్రయోజనాలు అందించాలని, తాగునీటి కొరత,పశువులకు నీరు,మేత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తలకొండపల్లి మండల రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఇమ్మడి మహేష్ స్పష్టం చేశారు.

దేశం కోసం యువత నడుం బిగించాలి: ఎంపీ డీకే అరుణ

శేరిలింగంపల్లి,అక్టోబర్,29 (ప్రజాజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ లైబ్రరీ ఆడిటోరియంలో మేరా యువ భారత్ మహబూబ్‌నగర్, ఉద్భవ్ సేవా సంసద్ ఆధ్వర్యంలో యువ సంసాద్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలనే ఉద్దేశంతో 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ నినాదంతో పాటు ఎస్ఐఆర్'పై యువతకు అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.దేశం కోసం యువత నడుం బిగించాలని, ఉన్నత చదువులపై ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.మత్తుకు బానిసై తమ అమూల్యమైన జీవితాలను చిత్తు చేసుకోవద్దని హితవు పలికారు.చాలా మంది ఎస్ఐఆర్ అంశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని, దీనిద్వారా అర్హులైన వాస్తవికులకు ఓటు హక్కు లభించి దేశ అభివృద్ధికి తోడ్పడుతుందని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ అనేది ఏ ఒక్క రాజకీయ పార్టీ కోసం కాదని, కేవలం దేశ భద్రత కోసం మాత్రమే పనిచేస్తుందని అవగాహన కల్పించారు.ఈ అవగాహన సదస్సులో పాలమూరు యూనివర్సిటీ వీసీ వీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ రమేశ్ బాబు,డీన్ మధుసూదన్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ సెల్ అధికారి డాక్టర్ ప్రవీణా పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా యువజన అధికారి కోటా నాయక్, జాతీయ యువజన అవార్డు గ్రహీత శివకుమార్, ఉద్భవ్ సేవా సంసద్ అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి,ప్రొఫెసర్ అర్జున్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

అల్వాల్‌లో ఉద్యమకారుల హక్కుల కోసం కొనసాగుతున్న దీక్షలు

43వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

అల్వాల్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని అల్వాల్ జేఏసీ నాయకులు పటోళ్ల సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను త్వరితగతిన నెరవేర్చి, వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అల్వాల్ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమకారులు 1,136 దీక్షలు నిర్వహించి రాష్ట్ర సాధనలో భాగస్వాములయ్యారని నాయకులు గుర్తుచేశారు. ప్రస్తుతం తమ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం మరోసారి రిలే నిరాహార దీక్షలు చేపట్టి పోరాటాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కే.కే. కమిటీ ఉద్యమకారుల సమస్యలపై త్వరగా స్పందించి, అర్హులైన వారందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించి, మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయాలని కోరారు.దీక్షల్లో భాగంగా 43వ రోజు రషీద్ నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో పటోళ్ల సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, దయాకర్, అనంతుల సంతోష్, ముత్యాలు, సంగమేశ్వర్, శ్రీనివాస్ గౌడ్, రవి, రమేష్ తదితరులు పాల్గొని దీక్షలకు సంఘీభావం తెలిపారు.

ఎల్‌నినో పేరుతో ధరల పెంపు తగదు

బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి నిత్యావసర ధరలను నియంత్రించాలి

బాకారం రాజా మహేంద్ర వర్మ

మొయినాబాద్: అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) ఎల్‌నినో వాతావరణ పరిస్థితులపై నెలకొన్న ఆందోళనలను ఆసరాగా చేసుకుని నిత్యావసర వస్తువుల ధరలను పెంచితే సహించేది లేదని చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రాజా మహేంద్ర వర్మ అన్నారు. సామాన్య ప్రజలకు భారంగా మారుతున్న ధరల పెరుగుదలను నియంత్రించడంతో పాటు, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్‌కు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో పంటల దిగుబడిపై ప్రభావం పడవచ్చనే అంచనాల నేపథ్యంలో కొందరు వ్యాపారులు ముందుగానే ధరలను పెంచుతున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పప్పులు, బియ్యం, వంటనూనెల వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెరిగితే పేద, మధ్యతరగతి కుటుంబాల నెలవారీ బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. మార్కెట్లో వాస్తవంగా ఉన్న సరుకుల నిల్వలు, సరఫరా పరిస్థితులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.
వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించకుండా హోల్‌సేల్, రిటైల్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా సరుకులను నిల్వ ఉంచిన వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన సందర్భాల్లో ప్రభుత్వ బఫర్ స్టాక్‌ను మార్కెట్లోకి విడుదల చేసి ధరలను అదుపులో ఉంచాలని సూచించారు.
ప్రజలు కూడా వదంతులను నమ్మి అవసరానికి మించి సరుకులు కొనుగోలు చేయవద్దని, దీనివల్ల కృత్రిమ కొరత ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాజా మహేంద్ర వర్మ కోరారు,

గ్రంథాలయానికి బిఎంఆర్ ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ పంపిణీ

పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులోకి

బీఎంఆర్ ఫౌండేషన్ నిర్వాహకుల వెల్లడి

తాండూరు అక్టోబర్ 29 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని ప్రధాన గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అవసరమైన స్టడీ మెటీరియల్ ను బీఎంఆర్ ఫౌండేషన్ ద్వారా సమకూర్చేందుకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సంపూర్ణ సహకారం అందించారని చెప్పారు. ఇప్పటికే కొంతమంది నిరుద్యోగులకు అవసరమైన పోటీ పరీక్షలకు స్టడీ మెటీరియల్ ను అందించినప్పటికీ మరి కొంతమంది నిరుద్యోగులకు అందుబాటులో ఉంచడం కోసం స్థానిక ప్రధాన లైబ్రరీలో ఉచిత స్టడీ మెటీరియల్ ఇంగ్లీష్,తెలుగు మీడియంలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా గ్రంథాలయ అభివృద్దే లక్ష్యంగా మరిన్ని పుస్తకాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు బిఎమ్ఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పర్యాద రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై డాక్టర్ ఆనంద్ అవగాహన

విశ్వభారతి కళాశాల సిబ్బందికి, వైద్యులకు పిలుపు

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పిలుపునిచ్చారు. వికారాబాద్ పట్టణంలోని విశ్వభారతి డిగ్రీ కళాశాల సిబ్బందితో నిర్వహించిన అవగాహన సదస్సులో, అలాగే వికారాబాద్, పరిగి ప్రాంతాలకు చెందిన ఎంబీబీఎస్, ఎండీ, ఎంఎస్ వైద్యులతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించారు. అర్హులైన పట్టభద్రులు, వైద్యులందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం నిబంధనల ప్రకారం తిరిగి నమోదు చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. డాక్టర్ మెతుకు ఆనంద్ విజ్ఞప్తికి స్పందించిన వైద్యులు ఓటరు నమోదుకు అవసరమైన పత్రాలను అందజేశారు. విద్యాసంస్థలు, వృత్తిపరమైన సంఘాలు అర్హులైన పట్టభద్రులకు అవగాహన కల్పించి, నమోదు ప్రక్రియలో చొరవ చూపాలని ఆయన కోరారు.

దివ్యాంగులు, క్యాన్సర్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రభుత్వ ఆసుపత్రిలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తనిఖీ

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ వైద్యులు, ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలోని వికలత్వ నిర్ధారణ కేంద్రం, క్యాన్సర్ వార్డును సందర్శించి వైద్య సేవలు, రోగులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వికలత్వ నిర్ధారణ కేంద్రంలో దివ్యాంగులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, వైకల్య నిర్ధారణ ప్రక్రియ, అందిస్తున్న సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దివ్యాంగులకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం క్యాన్సర్ వార్డును సందర్శించి చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవలు, వార్డులోని సదుపాయాలను పరిశీలించారు. క్యాన్సర్ రోగులకు మెరుగైన చికిత్స అందించడంతో పాటు, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యతను మెరుగుపరిచేందుకు అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శుభోత్, ఈఈపీఆర్ ఉమేష్, వైద్యులు, సంబంధిత అధికారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ నిర్లక్ష్యం చేయొద్దు

-ఫారం--18 దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

తాండూరు అక్టోబర్ 29 ప్రజా జ్యోతి :- పుట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆన్లైన్ ద్వారా ఓటు హక్కును నమోదు చేసుకున్న దరఖాస్తుదారుల నుండి ఫారం 18 పూర్తి చేసేందుకు నిర్లక్ష్యం చేయొద్దని తాండూర్ ఆర్డీవో అనిత అధికారులకు సూచించారు. గురువారం రోజు ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియలో భాగంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు గాను ఎన్నికల ఫారం--18 దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల వచ్చే నెల నవంబర్ 6 వరకు అర్హులైన పట్టభద్రులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను చేసేందుకు అవకాశం ఉంది అన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల వివరాల పూర్తి నమోదు కోసం పారదర్శకంగా పరిశీలన చేసి ఏఈఆర్ఓ కార్యాలయానికి పంపించాలని సూచించారు. భౌతికంగా స్వీకరించిన ఫారం--18 దరఖాస్తులను కార్యాలయంలోని రిజిస్టర్లో నమోదు చేసి, సంబంధిత సాఫ్ట్వేర్లో అదే రోజు డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. ఆన్లైన్లో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో ధృవీకరించి, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల నిబంధనలను పాటిస్తూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తాండూరు ఆర్డీవో కోరారు.

పత్తి పంట పొలాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారులు

ప్రత్తి పంటసాగులో క్షేత్ర పరిశీలన తీసుకోవాల్సిన జాగ్రత్తలు

బిజ్వారులో మిషన్ ఫర్ కాటన్ పథకం అమలు చేశాం

తాండూర్ మండల వ్యవసాయ అధికారి కొమురయ్య

తాండూరు అక్టోబర్ 29 ప్రజాజ్యోతి :- తాండూర్ మండలం బిజ్వార్ గ్రామంలోని పత్తి పంట పొలాన్ని వ్యవసాయ అధికారులు పలువురు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కొమరయ్య మాట్లాడుతూ (ప్రొడక్టివిటీ స్కీమ్) రైతులకు పత్తి పంట పొలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు అదేవిధంగా సమయానుకూలంగా పత్తి పంటపై పిచికారి చేయవలసిన మందుల విషయమై అన్ని విధాల సూచనలు చేస్తూ పంట చేతికి వచ్చేవరకు ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజను ప్రారంభంలో నే పత్తి విత్తనాలు పంపిణీ చేసిన తదుపరి ప్రత్తి పంట పొలంలో క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఏడాది వానాకాలం ప్రారంభంలో రైతులకు రాసీ స్విఫ్ట్ 929 అనే హైబ్రిడ్ పత్తి విత్తనాలను రైతులకు ఉచితంగా 256 ప్యాకెట్లను ఇవ్వడం జరిగిందన్నారు. పత్తిలో కాయ దశ ఉన్న సమయంలోనే పోషక మందులను, పురుగు మందులను కూడా రైతులకు రాయితీ ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సాగు చేసిన పత్తి పంటను పరిశీలించారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంటను సాగు చేయడంతో సాధారణంగా వచ్చే దిగుబడుల కంటే 3 రెట్లు దిగుబడి అధికంగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల వ్యవసాయాధికారి కొమురయ్య, వ్యవసాయ విస్తరణాధికారి సుమ, రాసీ పత్తి విత్తనాల కంపెనీ వికారాబాదు మేనేజర్ నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు

రాంపూర్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం

ధారూర్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి): మండలంలోని రాంపూర్ తండాకు చెందిన బాణావత్ లక్ష్మీబాయి ఇందిరమ్మ ఇంటిని మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి, వికారాబాద్ డీసీసీ జనరల్ సెక్రటరీ బాబా ఖాన్, మాజీ జెడ్పీటీసీ కుక్కింద రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ తరపున ఇంటి లబ్ధిదారు లక్ష్మీబాయికి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడంతోపాటు, వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేద కుటుంబాలకు భద్రత, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండు నాయక్, రాము యాదవ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

పరిగి పట్టణంలో కొనసాగుతున్న పనులను పరిశీలించిన కమిషనర్ కావాటి మల్లేష్, చైర్పర్సన్ కుడుముల రజిత

పరిగి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): పరిగి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ కావాటి మల్లేష్, చైర్పర్సన్ కుడుముల రజిత గురువారం పరిశీలించారు. పట్టణంలోని అమృత్ 2.0 పథకం కింద నిర్మిస్తున్న నీటి ట్యాంక్, ఓల్డ్ సిద్ధాంత కాలనీ, 11వ వార్డులోని ఎన్టీఆర్ కాలనీలో మురుగు కాలువల నిర్మాణ పనులతో పాటు నూతన మున్సిపల్ భవన నిర్మాణ పనులను వారు క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని వారు తెలిపారు. ముఖ్యంగా మురుగు కాలువల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ సాయి కిరణ్, కౌన్సిలర్ ఎజాజ్, అధికారి నర్సింగ్ రావు, నాయకుడలు కుడుముల వెంకటేష్తో పాటు సంబంధిత కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

దౌలాపూర్ భూ బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

యాలాల్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి యాలాల.... దౌలాపూర్ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ స్థలంలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని యాలల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరియం చెల్లించాలంటూ గత మూడు రోజులుగా మండల పరిషత్ కార్యాలయం ముందు బాధిత రైతులు రిలే నిరాహారదీక్ష చేపడుతున్నారు. ఈ దీక్షకు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి గురువారం సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు బాధిత రైతులకు ఎలాంటి నష్టపరిహారం లేకుండా అక్కడ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సీఎం సొంత జిల్లాలోని ఇలాంటి నిర్మాణాలు జరుగుతున్న నష్టపరిహారం చెల్లించకపోవడం శోచనీయమని అన్నారు వెంటనే జిల్లా కలెక్టర్ అక్కడికి సందర్శించి బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల్ మల్కయ్య ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు మహేందర్ టిఆర్ఎస్ నాయకులు అరవింద్ కుమార్ రెడ్డి, సంగం కుర్దు లాలు ముదిరాజ్, దెవలపర్ శ్రీనివాస్ యాదవ్, మహేష్ రెడ్డి, శ్రీశైలం, బెన్నూర్ మాజీ సర్పంచ్ పటేల్ రెడ్డి, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి

రోడ్డు ప్రమాదంలో బైక్ యాంకర్ మృతి

యాలాల్ అక్టోబర్ 29 ప్రజాజ్యోతి యలల... రోడ్డు ప్రమాదంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు.. ఈ సంఘటన గురువారం యలల మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దౌలాపూర్ గ్రామం సమీపంలో ఎదురెదురుగా వస్తున్న లారీ బైక్ ఢీకొని బైక్ పైన వ్యక్తి మృతి చెందాడని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తునట్లు పోలీసులు తెలిపారు.

ఓటు కోసం ఢిల్లీకి పయనం..రాజ్యాంగాన్ని కాపాడే పోరాటం

తలకొండపల్లి,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): ఓటర్ల జాబితాలో అక్రమంగా పేర్ల తొలగింపు,ఎన్నికల నిబంధనల ఉల్లంఘన,ప్రశ్నించిన వారిపై పోలీసు నిర్బంధాలకు వ్యతిరేకంగా నవంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్ లో మహా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బిఎల్ఏ రాఘవేందర్ గౌడ్ తెలిపారు.దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని,రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన చారిత్రక అవసరం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.ఓటు సామాన్యుడి ఆయుధమని, దానిని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.ఈ పోరాటం కేవలం రాజకీయ పార్టీలది కాదని,ప్రజలందరి పోరాటమని స్పష్టం చేసారు.

ప్రభుత్వ భూముల కబ్జాదారులకు తహశీల్దార్ మునిరొద్దీన్ మాస్ వార్నింగ్!

నోటీసులు ఇచ్చినా తగ్గేదేలేనా? రంగంలోకి దిగి అక్రమ కట్టడాల తొలగింపు

ఐదు నెలల గడువు ముగిసినా స్పందించకపోవడంతో అధికారుల కొరడా!

మోమిన్‌పేట్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని మోమిన్‌పేట్ తహసీల్దార్ మునిరొద్దీన్ తన చర్యలతో స్పష్టమైన సంకేతాలిచ్చారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై కొరడా ఝుళిపిస్తూ గురువారం వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో అక్రమ కట్టడాలను తొలగించారు. అధికారుల చర్యతో ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిలో కలవరం మొదలైంది.

ఐదు నెలల నోటీసులు.. అయినా మారని తీరు!

ప్రభుత్వ భూముల ఆక్రమణలపై అధికారులు ఇప్పటికే ఐదు నెలలుగా నోటీసులు జారీ చేసినప్పటికీ, సంబంధిత వ్యక్తులు స్పందించకపోవడంతో తహసీల్దార్ మునిరొద్దీన్ స్వయంగా రంగంలోకి దిగారు. పోలీసుల భద్రత మధ్య అక్రమ నిర్మాణాల తొలగింపు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి, నోటీసులను సైతం పట్టించుకోకపోతే చివరకు అధికారుల చర్యలను ఎదుర్కోవాల్సిందేనని ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

పోలీసుల బందోబస్తు మధ్య తొలగింపులు

మోమిన్‌పేట్ ఎస్సై భరత్ భూషణ్ సహకారంతో పోలీసుల సమక్షంలో తొలగింపు ప్రక్రియ చేపట్టారు. ఈ చర్యల్లో భాగంగా కాంతల మైబు, ఈడికి శ్రీనివాస్ గౌడ్, పాతూర్ దర్శన్, మంగలి కిష్టయ్య, మంగలి శంకరయ్య, కంకటి దర్శన్, జహంగీర్ తదితరులకు సంబంధించినట్లు గుర్తించిన అక్రమ ఆక్రమణలను తొలగించినట్లు సమాచారం.

ప్రభుత్వ భూముల జోలికొస్తే చర్యలు తప్పవు!

ప్రభుత్వ భూములు ప్రజా అవసరాల కోసం కేటాయించిన ఆస్తులని, వాటిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆక్రమించడం చట్టవిరుద్ధమని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. నోటీసులు ఇచ్చినా పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తే

అధికారులు కఠిన చర్యలు చేపట్టాల్సి వస్తుందని స్పష్టమైంది. మండలంలోని ఇతర ప్రాంతాల్లోనూ ప్రభుత్వ భూముల ఆక్రమణలపై అధికారులు దృష్టి సారించాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ తొలగింపు కార్యక్రమానికి దుర్గం చెరువు గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ సహకరించారు. పోలీసు సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు ఇదే తరహా నిబద్ధతతో ముందుకు సాగితే ఆక్రమణలకు అడ్డుకట్ట పడటమే కాకుండా ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు దోహదపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

చౌడాపూర్‌లో ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాలి

టీయూడబ్ల్యూజే హెచ్--143 నాయకుల విజ్ఞప్తి

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 29 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో శుక్రవారం (అక్టోబర్ 30) నిర్వహించనున్న 11:30 నిమిషాలకు టీయూడబ్ల్యూజే హెచ్--143 యూనియన్ ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,ప్రజాసంఘాల నాయకులు, జర్నలిస్టు మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చౌడాపూర్ మండల నూతన టీయూడబ్ల్యూజే హెచ్--143 యూనియన్ కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షులు కామారం రామస్వామి,ఉపాధ్యక్షులు జోగు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి యశ్వంత్ మాట్లాడుతూ.ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు జర్నలిస్టుల ఐక్యతకు,పాత్రికేయ కార్యకలాపాలకు దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా అందరూ తమ కార్యక్రమంగా భావించి హాజరుకావాలని వారు కోరారు.మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు,అధికారులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజలు పాల్గొని ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలకు పోలీసు సేవలను చేరవేయడమే సురక్ష లక్ష్యం

సాంకేతికతతో మారుతున్న సమాచార వ్యవస్థ

పోలీసు వ్యవస్థలోని త్యాగాలు, సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: డిజిపి సి.వి. ఆనంద్

స్థానిక భాషపై పట్టు ఉంటేనే ప్రజలతో మెరుగైన అనుసంధానం

ప్రాంతీయ యాసలు, భాషా వైవిధ్యమే ప్రత్యేకత

'సురక్ష' దిన పత్రిక ప్రథమ వార్షికోత్సవంలో డిజిపి సి.వి. ఆనంద్

శేరిలింగంపల్లి,అక్టోబరు 29 (ప్రజాజ్యోతి): మారుతున్న సమాచార వ్యవస్థలో పోలీసుల సేవలు,త్యాగాలు,ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను సమర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలంగాణ డిజిపి,సురక్ష దినపత్రిక ప్రధాన సంపాదకుడు సి.వి.ఆనంద్ పేర్కొన్నారు.పోలీసులపై తప్పుడు వార్తలు ప్రచారంలోకి వచ్చినప్పుడు వాస్తవాలను ప్రజలకు వివరించడంతోపాటు,ప్రజా సమస్యలు, పోలీసు సేవలు,నేరాలపై అవగాహన కల్పించడంలో సురక్ష కీలక పాత్ర పోషించాలని సూచించారు.తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సురక్ష దినపత్రిక ప్రథమ వార్షికోత్సవ సమావేశం గురువారం హైదరాబాద్‌లోని పేట్లబురుజులో ఉన్న సిటీ పోలీస్ కాలేజీలో జరిగింది.ఈ కార్యక్రమానికి డీజీపీ సి.వి. ఆనంద్ ప్రధాన సంపాదకుడి హోదాలో హాజరయ్యారు.సైబరాబాద్ పోలీస్ కమిషనర్,సురక్ష కార్యనిర్వాహక సంపాదకుడు రమేష్ ఆయనకు స్వాగతం పలికారు.ప్రముఖ పాత్రికేయుడు పమిడికాల్వ మధుసూదన్, మామిడి హరికృష్ణ, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలు, పోలీసు యూనిట్లకు చెందిన పీఆర్వోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సాంకేతికతతో మారుతున్న సమాచార వ్యవస్థ

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. సమాచార ప్రసార విధానంలో కాలానుగుణంగా అనేక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. గతంలో ఉర్దూ,ఆంగ్లం, తెలుగు పత్రికల ద్వారా ప్రజలకు వార్తలు చేరేవని, అనంతరం టీవీల ద్వారా పరిమిత సమయంలో వార్తలు ప్రసారమయ్యేవని గుర్తుచేశారు.సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో ప్రత్యక్ష ప్రసారాలు, సామాజిక మాధ్యమాలు విస్తృతమయ్యాయని చెప్పారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతిలో సెల్‌ఫోన్ ఉండటంతో సమాచారం క్షణాల్లో ప్రజలకు చేరుతోందన్నారు .ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను తక్షణమే తెలుసుకునే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. అయితే,సమాచారం వేగంగా వ్యాపిస్తున్న క్రమంలో అందులోని నిజానిజాలను నిర్ధారించడం సవాలుగా మారుతోందని చెప్పారు.కొన్ని సందర్భాల్లో వ్యక్తిగత కారణాలతో పోలీసులపై తప్పుడు కథనాలు ప్రచురించడం, వాస్తవాలను వక్రీకరించడం జరుగుతోందన్నారు.పోలీసుల సేవలు ప్రజలకు చేరాలి.

పోలీసులు విధి నిర్వహణలో ఎదుర్కొనే సవాళ్లు, సమాజం కోసం చేసే త్యాగాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని డిజిపి స్పష్టం చేశారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల సందర్భంగా నిర్వహించే రక్తదాన శిబిరాలు, ఇతర సేవా కార్యక్రమాలు పోలీసుల సామాజిక బాధ్యతకు నిదర్శనమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు, ప్రత్యేక కథనాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.పోలీసు వ్యవస్థలో చోటుచేసుకుంటున్న మార్పులు, పెట్రోలింగ్ విధానాలు, కిడ్నాప్ కేసులు,వివిధ నేరాలకు సంబంధించిన వివరాలు, ప్రజల భద్రత కోసం చేపడుతున్న చర్యలను సురక్ష లో ప్రచురించాలని అన్నారు.కేసుల దర్యాప్తులో ఎదురయ్యే సవాళ్లు, తప్పిదాల నివారణ, సిబ్బంది మంచి పనులు,వివిధ నేరాల్లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే కథనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతోపాటు, ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా ప్రత్యేక కథనాలు, వ్యాసాలు రూపొందించాలని తెలిపారు.

స్థానిక భాషపై పట్టు అవసరం

ప్రజలతో మాట్లాడేటప్పుడు స్థానిక భాషపై అవగాహన, పట్టు అధికారులకు ఎంతో అవసరమని డిజిపి అన్నారు. తెలుగు భాష ప్రాధాన్యాన్ని వివరిస్తూ.. బ్రిటిష్ పాలనలో స్థానిక భాషల అధ్యయనానికి ప్రాధాన్యం ఇచ్చిన విధానాలను ప్రస్తావించారు. స్థానిక భాష తెలిసినప్పుడే ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలు, వారి ఆలోచనా విధానం,సామాజిక పరిస్థితులను అధికారులు అర్థం చేసుకోగలుగుతారని చెప్పారు.తెలుగు భాషకు విశేష సేవలందించిన సి.పి. బ్రౌన్ కడప ప్రాంతంలో పనిచేసిన సమయంలో తెలుగు సాహిత్య గ్రంథాల సేకరణ, ప్రచురణకు కృషి చేశారని గుర్తుచేశారు. ఇక్కడి విషయాలు, విశేషాలను ఇంగ్లీష్, జర్మన్ వంటి ఇతర భాషల్లోకి అనువదించడం ద్వారా భాషా సంపదను విస్తృతంగా పరిచయం చేసే అవకాశం కలిగిందన్నారు.

మైనర్లపై లైంగిక దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించిన జడ్జి శాంతిలత

వికారాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 29(ప్రజా జ్యోతి): విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవర్చుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. శాంతిలత సూచించారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వికారాబాద్, సురక్షిత్ బచ్పన్ అభియాన్ ఆధ్వర్యంలో ఏసీఆర్ భృంగి జూనియర్ కళాశాలలో పోక్సో చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మైనర్లపై లైంగిక వేధింపులు, లైంగిక దాడులకు పాల్పడితే పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని జడ్జి వివరించారు. విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, మైనర్లు వాహనాలు నడపరాదని సూచించారు. బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎం. శ్రీనివాస్, కళాశాల డైరెక్టర్లు కుమారస్వామి, శివప్రసాద్, ప్రిన్సిపల్ మహేందర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఈశ్వర్

ఉత్తర్వులు జారీచేసిన ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు

ఈశ్వర్ ను సన్మానించిన సర్పంచ్ విజయ్ కుమార్

యాచారం, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ ఈశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు విట్యాల నరసింహ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నందివనపర్తి సర్పంచ్ విజయ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఈశ్వర్ ను కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ ? సమర్థవంతమైన నాయకత్వంలో ఎస్సీ మోర్చా మరింత బలోపేతం కావాలని, సమాజంలోని ఎస్సీ వర్గాల సంక్షేమానికి, పార్టీ అభ్యున్నతికి అంకితభావంతో సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆశించిన స్థాయి కంటే మెరుగ్గా తన బాధ్యతలు నిర్వర్తిస్తానని తనకు నియామక బాధ్యతలు అప్పగించిన ఎస్సీ మోర్చా పెద్దలకు ఈశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం ప్రజా ప్రతినిధులతో సమావేశం

గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

శేరిలింగంపల్లి,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అధ్యక్షతన నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని నాయకులకు సూచించారు.అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని,గతంలో ఓటు వేసిన పట్టభద్రులు సైతం తిరిగి తమ పేర్లను నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రతి నాయకుడు తన ఇంటి నుంచే ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి,తమ కుటుంబ సభ్యులతో పాటు కాలనీలు, డివిజన్లలోని పట్టభద్రులను గుర్తించి నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. నవంబర్ 6 చివరి తేదీ కావడంతో సమయం వృథా చేయకుండా ఓటరు నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు కృషి చేయాలని అన్నారు.రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు తిరిగి కోరుకుంటున్నారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను,యువతకు ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజలకు వివరించాలని నాయకులకు సూచించారు.రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించేలా,మంచి మెజారిటీ సాధించేందుకు ప్రతి నాయకుడు,కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అంజమ్మ,దార్గుపల్లి నరేష్,షామ్లెట్ శ్రీనివాస్, నరేష్ సింగ్,అనిల్ సింగ్,దార్గుపల్లి పరమేష్,కృష్ణ రావు,తాహెర్,బురాన్,ఖాదర్ ఖాన్,బాలమణి ,మాధవి,అజయ్ గౌడ్,అజీమ్,లాయిక్,మక్ బుల్,బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు,ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియంలో సదర్ ఉత్సవాలకు కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29(ప్రజా జ్యోతి) వచ్చే నెల 4న ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్న శ్రీ కృష్ణ సదర్ సమ్మేళనం ఉత్సవాలకు హాజరుకావాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానించారు. ఈ మేరకు మినిస్టర్ క్వార్టర్స్‌లో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కలిసి ఉత్సవ కమిటీ ప్రతినిధులు కూన శ్రీశైలం గౌడ్ కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు అరవింద్ యాదవ్, గౌరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిని కరువు మండలంగా ప్రకటించి రైతులకు న్యాయం చేయాలి

బీఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టెల శ్రీశైలం యాదవ్

తలకొండపల్లి,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): ఎల్ నినో ప్రభావంతో తలకొండపల్లి మండలం తీవ్రంగా నష్టపోయినప్పటికీ,ప్రభుత్వం ప్రకటించిన 365 కరువు మండలాల జాబితాలో చోటు దక్కకపోవడంపై బీఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టెల శ్రీశైలం యాదవ్ గురువారం ఆవేదన వ్యక్తం చేశారు.పక్క మండలాలు ఆమనగల్,మాడుగులను కరువు మండలాలుగా ప్రకటించి,ఎమ్మెల్యే సొంత మండలమైన తలకొండపల్లిని విస్మరించడం వెనుక అధికారుల తప్పుడు నివేదికలు ఉన్నాయని ఆరోపించారు.మండలంలో పంటలు ఎండిపోయి,భూగర్భ జలాలు అడుగంటి,విద్యుత్ సమస్యలతో రైతులు విలవిలలాడుతున్నా కరువుగా గుర్తించకపోవడం దారుణమన్నారు.వాస్తవ పరిస్థితులను మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి తలకొండపల్లిని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఎక్సైజ్ కానిస్టేబుల్ సహాసం

సెల్‌ఫోన్లు, బంగారం, నగదు బ్యాగ్‌తో దొంగను చేజ్ చేసి పట్టుకున్న ఎక్సైజ్ కానిస్టేబుల్.
దొంగను, బ్యాగును పటాన్ చెరువు పోలీస్ స్టేషన్‌లో అప్పగింత.
ఎక్సైజ్ అధికారుల అభినందనలు..

శేరిలింగంపల్లి,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): సంగారెడ్డి బస్టాండ్‌లో బ్యాగు,బస్సులో సెల్‌ఫోన్లు కొట్టేసి కంది స్టేజీ వద్ద దిగిన వ్యక్తిపై కండక్టర్ అనుమానం వ్యక్తం చేస్తూ అందరిని అలర్ట్ చేశాడు.కంది స్టేజీ వద్ద దిగిన వ్యక్తిపై కండక్టర్ అనుమానంవ్యక్తం చేయడం,విధుల నిర్వాహణ కోసం సంగారెడ్డి నుంచి హైదరాబాద్ నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్ కు బస్సులో వస్తున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ డి.మల్కయ్య తేరుకొని.బస్సు లోంచి దిగి వ్యక్తిని పట్టు కొవడానికి వెళితే ఆతడు పరుగులు తీశాడు.కండక్టర్ అనుమానం నిజమేనని భావించి ఎక్సైజ్ కానిస్టేబుల్ ఆర కిలో మీటర్ వరకు పరుగేత్తి వ్యక్తినివెళ్లి పట్టుకున్నాడు. నిందితుడు రాజమండ్రి ప్రాంతానికి చెందిన బి.వెంకటేశ్వర్లు అని తెలుసుకున్నారు. వెంకటేశ్వర్ల వద్ద చోరికి పాల్పడిన బ్యాగను సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితుడనికి అదే బస్సులో తీసుకొని వచ్చి పటాన్ చెరువు పోలీస్ స్టేషన్‌లో నిందితుడిని బ్యాగును,సెల్ ఫోన్లను కానిస్టేబుల్ మల్కయ్య తోపాటు కండక్టర్, డ్రైవర్ కలిసి అప్పించారు.బ్యాగులో బంగారు నగలు,డబ్బు ఉన్నట్లు గుర్తించారు.దొంగను అరకిలో మీటర్ పరుగెత్తి పట్టుకొని పట్టుక వచ్చిన కానిస్టేబుల్ మల్కయ్యను బస్సులో.ఉన్న ప్రయాణికులతో పాటు హైదరాబాద్ ఎక్సైజ్ సూపరింటెండ్ జీవన్ కిరణ్ అభినందించారు.

తెలంగాణలో తీవ్ర కరువు..రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం

జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

తలకొండపల్లి,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): ఎల్ నినో ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని,ముఖ్యంగా ఉమ్మడి రంగారెడ్డి,నాగర్ కర్నూల్ జిల్లాల్లో సాగు,తాగునీటికి తీవ్ర కొరత ఏర్పడిందని బీజేపీ నేత,జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కరువు పరిస్థితులను ముందుగానే అంచనా వేసి తగిన చర్యలు చేపట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు.కల్వకుర్తి నియోజకవర్గంలోనే వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నా,బోర్లు అడుగంటుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు.కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు సరైన పంట నష్టపరిహారం అందించడం లేదని,కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని విమర్శించారు.రైతులకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం చేతులెత్తేయడం దారుణమన్నారు.కరువుతో అల్లాడుతున్న రైతులు,వ్యవసాయ కూలీలు,పేద ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని,సాగు,తాగునీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు పంట నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

అవినీతి రహిత సమాజ నిర్మాణమే మా ప్రధాన లక్ష్యం!

అవినీతి అక్రమాలు అసాంఘిక కార్యకలాపాలపై చట్టబద్ధమైన పోరాటం
పేదల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం
జాతీయ అవినీతి నిరోధక సంస్థ ఉపాధ్యక్షుడిగా నల్ల సంజీవ రెడ్డి నియామకం

శేరిలింగంపల్లి,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): సమాజంలో అవినీతిని నిరోధించడం,ప్రభుత్వ సేవల్లో పారదర్శకతను ప్రోత్సహించడం, సామాన్య ప్రజల హక్కుల పరిరక్షణకు కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యమని నల్ల సంజీవ రెడ్డి తెలిపారు.నేషనల్ యాంటీ కరప్షన్ అండ్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడిగా తనను నియమించినట్లు సంస్థ జారీ చేసిన నియామక పత్రంలో పేర్కొన్నారని ఆయన వెల్లడించారు.తన మీద నమ్మకంతో తనను జాతీయ ఉపాధ్యక్షుడుగా నియమించిన డాక్టర్ రాజేష్ శుక్లా గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా నల్ల సంజీవ రెడ్డి మాట్లాడుతూ...అవినీతి ఆరోపణలపై ఆధారాలు సేకరించి, వాస్తవాలను పరిశీలించి, సంబంధిత చట్టబద్ధమైన అధికారులకు ఫిర్యాదు చేయడం ద్వారా చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.అవినీతిపై పోరాటం పేరుతో ఎవరినీ బెదిరించడం, నిరాధార ఆరోపణలు చేయడం తమ ఉద్దేశం కాదని,చట్టాన్ని గౌరవిస్తూ ప్రజాస్వామ్య పద్ధతుల్లో పనిచేయడమే లక్ష్యమని తెలిపారు.కార్మికులు, అసంఘటిత కార్మికులు, రైతులు,విద్యార్థులు,పేద ప్రజలకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వివరించారు.విద్య, వైద్యం,ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అర్హులైన ప్రజలకు అందేలా అవగాహన కల్పించడంతోపాటు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.పదవి కోసం కాదు,ప్రచారం కోసం కాదు అవినీతి రహిత సమాజం, ప్రజల సంక్షేమం కోసమే మా కృషి.అని నల్ల సంజీవ రెడ్డి తెలిపారు.ఈ ప్రజాహిత కార్యక్రమాల్లో యువత, మహిళలు,సామాజిక కార్యకర్తలు, న్యాయవాదులు, కార్మికులు, రైతులు భాగస్వాములు కావాలని ఆహ్వానించారు.

ఈటల రాజేందర్ పాదయాత్ర.. పాల్గొన్న నాయకోటి పవన్ కుమార్

ఎల్బీనగర్ అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను అక్కడి నుంచి తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర మూడో రోజు కొనసాగింది. ఈ పాదయాత్రలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పాల్గొని, డంపింగ్ యార్డ్ సమస్యలపై ప్రజలకు మద్దతు తెలిపారు. డంపింగ్ యార్డ్ కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు దుర్వాసన, వాయు కాలుష్యం, దోమల బెడదతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డ్‌ను తరలించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ నాయకులు, రంగారెడ్డి జిల్లా అర్బన్ నాయకులు, కార్యకర్తలతో పాటు కొత్తపేట డివిజన్ బీజేపీ నాయకులు వగ్గుల సుందర్ నారాయణ, కొత్త తిరుమల, ఊరెళ్లి రామకృష్ణ, శరన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి ప్రశాంత్ రూ.1,00,116 విరాళం

భక్తాంజనేయ స్వామి కమిటీకి అందుచేత
దళిత నాయకుడికి ఆలయ కమిటీ కృతజ్ఞతలు

ప్రజా జ్యోతి, కుత్బుల్లాపూర్ : నెహ్రూనగర్‌లోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి దళిత నాయకుడు, కుత్బుల్లాపూర్ ప్రజాసేవకుడు, ఆంజనేయ స్వామి భక్తుడు ప్రశాంత్ రూ.1,00,116 విరాళంగా అందజేశారు. గురువారం ఆలయ నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాల కోసం ఈ మొత్తాన్ని అందించారు. ఆలయ నిర్మాణంతో పాటు భగవత్ భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు స్థానికులు, భక్తులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. దేవాలయ నిర్మాణం, ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు భక్తులు ముందుకు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సాధన స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి, రవి, అంజి తదితరులు హాజరయ్యారు. బస్తీ వాసులు ఆలయ నిర్మాణానికి సహకరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఆలయ నిర్మాణానికి విరాళాలు అందిస్తూ సహకరిస్తున్న దాతలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

పట్టభద్రుల ఓటు నమోదుపై కాంగ్రెస్ అవగాహన సదస్సు

సామా రామ్మోహన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
నవంబర్ 6లోపు అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలి: మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్టు / అక్టోబర్ 29(ప్రజాజ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామా రామ్మోహన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని యువ నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు గురువారం అబ్దుల్లాపూర్‌మెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బింగి దేవదాస్‌గౌడ్ అధ్యక్షతన పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామా రామ్మోహన్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. మండల పరిధిలోని పట్టభద్రులైన అర్హులందరినీ గుర్తించి, నవంబర్ 6వ తేదీలోపు ఓటు నమోదు చేయించేలా బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించి, పార్టీ అభ్యర్థి విజయానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాటసింగారం రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి జయపాల్‌రెడ్డి, ఎస్ఆర్ కోఆర్డినేటర్ చైతన్యకృష్ణ, గడ్డన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిలక మధుసూదన్‌రెడ్డి, బి-బ్లాక్ అధ్యక్షుడు భాస్కరాచారి, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచులు మందుగుల శ్రీశైలం గౌడ్, జక్క రవీందర్‌రెడ్డి, కొలను రవీందర్‌రెడ్డి, పబ్బతి బాలకృష్ణ, కోట ప్రభాకర్‌రెడ్డి, అంతటి జంగమయ్య, మాజీ సర్పంచ్ అంతటి ఉషయ్య, మారుతి ప్రసాద్, గుజ్జ రాంరెడ్డి, రాము యాదవ్, బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై విద్యార్థినులకు అవగాహన కల్పించాలి

బాలల రక్షణ, హక్కులపై అవగాహన అవసరం

అబ్దుల్లాపూర్ మెట్టు/ అక్టోబర్ 29(ప్రజాజ్యోతి): విద్యార్థినులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించడంతో పాటు, బాలల హక్కులు, రక్షణ చర్యలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని కార్యక్రమంలో అధికారులు సూచించారు.మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ ఉమెన్స్ స్కూల్‌లో గురువారం ఉదయం 9 గంటలకు పోక్సో (గూజుూ) చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీవాణి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారులు సుగుణ, శ్రీనివాస్, సైకాలజిస్ట్ అనిత, వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ రవిబాబు, ఎస్సై అనిల్‌కుమార్ పాల్గొన్నారు. విద్యార్థినులకు పోక్సో చట్టం ప్రాధాన్యతను వివరించడంతో పాటు, బాలలపై లైంగిక వేధింపుల నివారణ, వ్యక్తిగత భద్రత, చట్టపరమైన రక్షణ అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ద

తలకొండపల్లి మండలాన్ని కరువు మండలంగా గుర్తించాలి

తలకొండపల్లి,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండలాన్ని వెంటనే కరువు మండలంగా గుర్తించాలని తలకొండపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్యలు మాట్లాడారు.కల్వకుర్తి నియోజకవర్గంలో ఆమనగల్,మాడుగుల మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని,కేవలం 2 కి.మీ దూరంలో ఉన్న కేశంపేటను కూడా ప్రకటించి,ఎమ్మెల్యే సొంత మండలమైన తలకొండపల్లిని విస్మరించడం బాధాకరమన్నారు.మండలంలో రైతులు పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని,ఎల్‌నినో ప్రభావం,భూగర్భ జలాలు అడుగంటడం,విద్యుత్ సమస్యలతో పంటలన్నీ ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు క్షేత్రస్థాయిలో సరిగ్గా పరిశీలించకుండా నివేదికలు ఇవ్వడం వల్లే తలకొండపల్లికి అన్యాయం జరిగిందని,వాస్తవ పరిస్థితులను మరోసారి పరిశీలించి కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,సర్పంచులు వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,కోర్ర శిరీష కృష్ణ నాయక్,గుల్ల సుధాకర్,వార్డు సభ్యులు నాయిని లక్ష్మీకాంత్,రాంపూర్ మత్స్యశాఖ సొసైటీ ప్రధాన కార్యదర్శి చిల్కం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

ఎమ్మెల్యే గాంధీ సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన ఐపిఎస్

శేరిలింగంపల్లి,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై మాదాపూర్ లోని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం లో సిఎంసి కమిషనర్ సృజన తో సమీక్షా సమావేశం జరిపిన పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిత్యం ట్రాఫిక్ రద్దీ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని,ట్రాఫిక్ కష్టాల నుండి గట్టెక్కించే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,ప్రత్యామ్నాయ రహదారుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టేలా అధికారులకు సూచనలు ఇవ్వాలని, ట్రాఫిక్ రహిత సమాజం కోసం రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని,లింక్ రోడ్ల ను ఏర్పాటు చేయాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.మసీదు బండ రోడ్డు,తారా నగర్ రోడ్డు,శ్రీదేవి థియేటర్ రోడ్డు,మియాపూర్ చౌరస్తా రోడ్డు,అంజయ్య నగర్ రోడ్డు,కాజగూడ రోడ్డు, ఐఐఐ టీ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలని,అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను త్వరితగతిన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని , రోడ్డు విస్తరణలో స్థలాలు, భవనాలు కోల్పోతున్నవారికి సముచిత న్యాయం చేయాలని,వారి జీవనాధారం కోల్పోవడం జరుగుతుంది కావున అందరికీ సమ న్యాయం చేయాలని,టిడిఆర్ ప్రక్రియ ను వేగవంతం చేయాలని, అదేవిధంగా అంజయ్య నగర్ రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, తారా నగర్ రోడ్డు విస్తరణ పనులు వేగం పెంచాలని,ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు గట్టెక్కెల చూడాలని,రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలని,అధికారులకు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వాలని,టౌన్ ప్లానింగ్, సీఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు సమన్వయంతో పనిచేసేలా చూడాలని కమిషనర్ ని కోరడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ

తెలియచేశారు.గంగారం చెరువు నుండి జాతీయ రహదారి (ఎన్ హెచ్ -65) అపర్ణ హిల్ పార్క్ వరకు లింక్ రోడ్డు టెండర్ పూర్తి అయినది అని, సంబంధిత పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కమిషనర్ ని కోరడం జరిగినది.ఈ లింక్ రోడ్డు వలన ప్రజలకు ఎంతో సాంత్వన చేకూరునని, ట్రాఫిక్ సమయం తగ్గి,ఇంధనం ఆదా అవునని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అదేవిదంగా ఆల్విన్ కాలనీ లోని పైప్ లైన్ రోడ్డు లో పాత బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మించాలని, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని,నాలా పై బ్రిడ్జి నిర్మాణం వలన రాకపోకలకు సులభతరం అవుతుంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.చందానగర్ ప్రధాన రహదారి, హైదర్ నగర్, మియాపూర్ బొల్లారం రోడ్డు లో, వివేకానంద నగర్ బాగ్ అమీర్ కాలనీ జాతీయ రహదారి నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉండే రోడ్డు అని,ప్రమాదాలు జరుగునని, పాదచారులకు రోడ్డు దాటడం కష్టంగా ఉండునని ప్రజలు రోడ్డు దాటే సమయంలో చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, ప్రమాదాల బారిన పడుతున్నారు అని, పరిసర ప్రాంత ప్రజలకు ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి లు ఎంతగానో ఉపయోగపడుతాయి అని, పాదచారులు సురక్షితంగా రోడ్డు దాటడానికి అన్ని హంగులతో సకల సౌకర్యాలతో ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువచ్చేల చర్యలు

తీసుకోవాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం వలన వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రజలకు రక్షణ కల్పిస్తుంది అని, వేగంగా వెళ్లే వాహనాల మధ్య రోడ్డు దాటే ప్రమాదాలను తగ్గిస్తుంది అని,జనాల రాకపోకల వల్ల రోడ్లపై ఏర్పడే ట్రాఫిక్ జామ్‌లను తగ్గిస్తుంది.అని,వృద్ధులు, దివ్యాంగుల కోసం మెట్లతో పాటు లిఫ్టులు లేదా రాంప్‌లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని,అసంపూర్తిగా మిగిలిపోయిన నాలా విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, చెరువుల సుందరీకరణ పనులు చేపట్టాలని, పార్కులను అభివృధి చేయాలని,అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండేలా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వీలుగా, సమన్వయం తో పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ సందర్భంగా కమిషనర్ సృజన మాట్లాడుతూ.. పైన పేర్కొన్న అంశాల పై సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిసిపి వెంకన్న, ప్రాజెక్ట్ సిఈ శ్రీ లక్ష్మీ, ఈ ఈ గోపాల్,సీఎంసి.ఎస్ ఈ శ్రీకాంతిని,ల్యాండ్ అక్విజేషన్ ఆఫీసర్ అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

చైతన్య పాఠశాలలో విద్యార్థికి గాయం.. యాజమాన్యంపై తండ్రి ఫిర్యాదు

ప్రిన్సిపల్ దురుసు ప్రవర్తనపై విచారణ జరిపించాలని డిమాండ్

మొయినాబాద్: అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామానికి చెందిన కామ రవీందర్ తన కుమారుడు చైతన్య పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడని తెలిపారు. పాఠశాలలో జరిగిన ఘటనలో తన కుమారుడు గాయపడినప్పటికీ, పాఠశాల యాజమాన్యం అతని ఆరోగ్యం, భద్రత విషయంలో తగిన శ్రద్ధ చూపలేదని ఆరోపించారు.ఈ విషయంపై పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించేందుకు వెళ్లిన తనతో ప్రిన్సిపల్ దురుసుగా ప్రవర్తించారని రవీందర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. “మీ పిల్లలకు మర్యాద తెలియదు” అంటూ తనను అవమానించారని ఆరోపించారు. అంతేకాకుండా, తనపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఫిర్యాదులో తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, విద్యార్థి గాయపడిన పరిస్థితులు, పాఠశాల సిబ్బంది వ్యవహరించిన తీరుపై నిజానిజాలు వెలికితీయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని, మొయినాబాద్ మండల విద్యాశాఖ అధికారిని రవీందర్ కోరారు. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించినట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు,

రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజనులు ఏకమవ్వాలి

ఎన్ని దశాబ్దాలు గడిచిన బానిస సంకెళ్లు పోలేదు!

రాష్ట్రంలో బీఎస్పీ పార్టీని అధికారంలోకి తెద్దాం

-చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ అమీర్, -

వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కట్టెల మల్లేశం

తాండూరు అక్టోబర్ 29 ప్రజా జ్యోతి :- బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా అందరు పనిచేయాల్సిన అవసరం ఉందని బి ఎస్ పి పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ అమీర్, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కట్టెల మల్లేశం సూచించారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని బిఎస్పీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి ఎన్నో దశాబ్దాలు గడిచిన సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం కోసం పోరాడుతున్న బహుజనుల జీవితాల్లో నిజమైన మార్పు రాలేదని ఆవేదన వ్యక్తపరిచారు. కేవలం అధికారంతోనే బహుజనులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తాండూరు నియోజకవర్గ బి ఎస్ పి పార్టీ ఇంచార్జ్ కృష్ణయ్య గౌడ్

ఆధ్వర్యంలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిదంగా కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం బి ఎస్ పి పార్టీ మాజీ ఇంచార్జ్ డాక్టర్ వెంకటేశ్వర్లు అకాల మరణాన్ని జ్ఞాపకం చేసుకుని ఆయనకు సంతాపంగా సమావేశంలో కొద్దినిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు బీఎస్పీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. బహుజనులు కేవలం ఓటు బ్యాంకుగానే మిగిలిపోకుండా, పాలకుల స్థానంలో కూర్చున్నప్పుడే వారి సంక్షేమం, ప్రగతి పరిపూర్ణమవుతాయని

అన్నారు. బి ఎస్ పి పార్టీ అధికారంలోకి వస్తేనే ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు సమాజంలో వివక్షతకు గురవుతున్న వర్గాలకు సామాజిక హోదా, ఆత్మగౌరవం లభిస్తాయన్నారు. అనంతరం తాండూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు ఇంచార్జీలుగా నవీన్ యాదవ్, కృష్ణయ్య గౌడ్, అధ్యక్షులుగా మ్యాతరి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా టిప్పర్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర అనిల్, కార్యవర్గ సభ్యులుగా అడికె మల్లేష్, బహుజన వాలంటీర్ ఫోర్స్ కన్వీనర్ గా ఎం.శ్యామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు ప్రారంభం

విద్యార్థులకు నాణ్యమైన డిజిటల్ విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

చౌడాపూర్ మండల విద్యాశాఖ అధికారి రామచందర్

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 29 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన డిజిటల్ తరగతులు,కంప్యూటర్లను మండల విద్యాశాఖ అధికారి రామచందర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడనున్నాయి.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రామచందర్ మాట్లాడుతూ.నేటి ఆధునిక యుగంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని అన్నారు.డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోవడంతో పాటు,సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన

పెంచుకోవచ్చని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.విద్యార్థులు డిజిటల్ తరగతులను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు.ఉపాధ్యాయులు సైతం ఆధునిక బోధనా పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థుల్లో నేర్చుకోవాలనే ఆసక్తిని పెంపొందించాలని

కోరారు.ఈకార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దస్తయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి,జి రవికుమార్,స్థానిక ఉపసర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్,కొత్తపల్లి గ్రామం మహిళా సంఘం అధ్యక్షురాలు పార్వతమ్మ,ఉపాధ్యాయురాలు లక్ష్మి,రేష్మ బేగం,కొత్తపల్లి గ్రామ వార్డు సభ్యులు కాటికె యధిలాల్ పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

30 సంవత్సరాల సమస్య పరిష్కారానికి పనులు ప్రారంభం

అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) పెద్ద అంబర్ పేట్ లో నెలకొన్న 30 సంవత్సరాల దీర్ఘకాలిక సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుందని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధంకి కృష్ణారెడ్డి తెలిపారు. నాలుగు నెలల క్రితం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో 12 కోట్ల రూపాయల వ్యయంతో పెద్ద అంబర్పేట్ నుండి పసుమాముల గ్రామం వరకు ప్రారంభం అయిన డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులు పసుమాముల గ్రామంలో మొదలై పెద్ద అంబర్పేట్ సాయి నగర్ నుండి లక్ష్మారెడ్డి పాలెం మైత్రి కుటీర్ నుండి వచ్చి కలిసి కూడలి వద్ద లెవెల్స్ ను తాజా మాజీ కౌన్సిలర్ విజయేందర్ రెడ్డి, బద్దం రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొని పనులను పర్యవేక్షించారు.

మాల్ బస్టాండ్‌ను వెంటనే పునరుద్ధరించాలి!

డిబిఎస్ఏ :జిల్లా కార్యదర్శి జోగు శంకర్

డిపో అధికారులకు వినతి అందజేసిన డీబీఎస్ఏ

విద్యార్థులు, ప్రజల పక్షాన డిబిఎస్ఏ ఉద్యమిస్తుంది

యాచారం, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వీడాలని డిబిఎస్ఏ :జిల్లా కార్యదర్శి జోగు శంకర్ అన్నారు. మాల్ బస్టాండ్ ను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ డిపో అధికారులకు ఆ నాయకులు వినతి అందజేశారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బస్టాండ్ సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బస్సుల కోసం రోడ్లపై నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన బస్టాండ్ నిరుపయోగంగా మారి ప్రైవేటు వ్యక్తుల పార్కింగ్‌కు ఉపయోగపడుతుండటం బాధాకరమన్నారు. విద్యార్థుల కష్టాలు ఆర్టీసీ అధికారులకు కనిపించడం లేదా.? అని ప్రశ్నించారు. ప్రైవేటు పార్కింగ్‌ను తొలగించి విద్యార్థులు, ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, విద్యార్థులు, ప్రజల పక్షాన డీబీఎస్ఏ ఉద్యమిస్తుందని స్పష్టం చేశారు.

తలకొండపల్లిని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలి: మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): కల్వకుర్తి ఎమ్మెల్యే సొంత మండలమైన తలకొండపల్లిలో కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ,ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో ఆ మండలానికి చోటు కల్పించకపోవడంపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.కల్వకుర్తి నియోజకవర్గంలో ఆమనగల్,మాడుగుల మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిందని, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సొంత మండలమైన తలకొండపల్లిని జాబితాలో చేర్చకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తలకొండపల్లి మండలంలో ఎన్ని ఎకరాల్లో ఏయే పంటలు సాగు చేశారు? ఎల్ నినో ప్రభావంతో పంటలు ఎక్కడెక్కడ ఎండిపోయాయి? భూగర్భ జలాలు ఎంతమేర అడుగంటాయి? అనే అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించలేదని అన్నారు.తలకొండపల్లికి తూర్పున ఆమనగల్లు,పడమర కేశంపేట, ఉత్తరాన కందుకూరు, దక్షిణాన మిడ్జిల్ మండలాలు కరువు మండలాలు అయినప్పుడు నడిబొడ్డున ఉన్న తలకొండపల్లి ఎందుకు కాదని నిలదీశారు.వెంటనే తలకొండపల్లిని కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జాతీయ జర్నలిస్టుల పురస్కారం--2026 అందుకున్న మీసాల ఎల్లేష్

అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది -

- మీసాల ఎల్లేష్

బోయిన్ పల్లి, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి): జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, హక్కుల సాధన కోసం చేస్తున్న కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం సంతోషంగా ఉందని దళిత్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్ అన్నారు. గురువారం నెల్లూరు జిల్లాలో ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రదానం చేసిన జాతీయ జర్నలిస్టుల పురస్కారం--2026ను ఆయన అందుకున్నారు.ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీల మోహన్ కృష్ణ, మాజీ డీఐజీ శ్రీనివాస్ చేతుల మీదుగా మీసాల ఎల్లేష్‌తో పాటు దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్, ప్రధాన కార్యదర్శి అంకూర్ డేవిడ్, వర్కింగ్ కార్యదర్శి ధనుష్ పురస్కారాలను అందుకున్నారు.ఈ సందర్భంగా మీసాల ఎల్లేష్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని స్పష్టం చేశారు.జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

పార్టీలో విభేదాలు లేవు.. అందరం కలిసి పనిచేస్తాం

బషీరాబాద్ కాంగ్రెస్‌కు కంచుకోట.. వచ్చే ఎన్నికల్లో జెండా ఎగరడం ఖాయం

బషీరాబాద్, అక్టోబర్ 29, ప్రజా జ్యోతి: వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురువారం హైదరాబాద్‌లో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, అందరం ఐక్యంగా కలిసి పనిచేస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నాయకత్వంలో రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో బషీరాబాద్ మండలం అభివృద్ధి బాటలో పయనిస్తోందని పేర్కొన్నారు. బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉందని, వచ్చే ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేపట్టనున్న పర్యటనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పాల్గొంటారని తెలిపారు. పార్టీలో విభేదాలు ఉన్నాయంటూ జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి బషీరాబాద్ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్ సొసైటీ మాజీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి మార్కెట్ మాజీ చైర్మన్ మాధవరెడ్డి శ్రీనివాసరెడ్డి రాము నాయక్ నర్సింలు గౌడ్ పవన్ ఠాకూర్ శివకుమార్ సురేష్ సిద్ధార్థ సాయిలు గౌడ్ మునీర్ రాజన్న జగన్నాథ్ నరేష్ సాబన్న జైహిర్ రాము నాయక్ దన్ సింగ్ రాఘవేందర్ విశ్వనాథ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల ప్రధాన కార్యదర్శిగా మాహంకాళి దేవేందర్

ఉద్యమకారుడికి సముచిత గుర్తింపు.. పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రాధాన్యం

ఇంత గొప్ప అవకాశం కల్పించిన ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు..

పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తా: మాహంకాళి. దేవేందర్

తొర్రూర్, మహబూబాబాద్ జిల్లా : మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం మాటేడు గ్రామానికి చెందిన మాహంకాళి దేవేందర్‌కు కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించారు. దేవేందర్ ని తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యమకారుడికి పార్టీ బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి, వారికి తగిన అవకాశాలు కల్పించడంపై కాంగ్రెస్ నాయకత్వం దృష్టి సారించిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర..

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో మాహంకాళి దేవేందర్ తనదైన శైలిలో నిరసన తెలిపి ఉద్యమ స్ఫూర్తిని చాటుకున్నారు. తొర్రూర్‌లోని అంబేద్కర్ విగ్రహం నుంచి సెంటర్ వరకు మోకాళ్లపై నడిచి రాష్ట్ర సాధన పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు. అనంతరం మాటేడు గ్రామ మాజీ ఉపసర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ ప్రజల్లో గుర్తింపు పొందారు.

ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డిలకు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తన నియామకంపై మాహంకాళి దేవేందర్ హర్షం వ్యక్తం చేశారు. తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

అలాగే తనకు సహకారం అందించిన జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం

పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మాహంకాళి దేవేందర్ పేర్కొన్నారు. తొర్రూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అనుభవం, గ్రామస్థాయిలో పనిచేసిన పరిచయాలతో పార్టీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని దేవేందర్ వెల్లడించారు.

బిగ్ ప్లాన్‌లో కేసీఆర్

హైదరాబాద్ : ఎగిసిపడే ప్రతి అలకూ తిరిగి పైకి లేచే నైజం ఉంటుంది... అనుభవించిన ఓటమి కంటే.. గుండెల్లో రగిలే ఆత్మగౌరవమే నాయకుడిని మళ్లీ ప్రజాక్షేత్రంలోకి నడిపిస్తుంది.. అలాంటి ఒక ఉద్వేగభరితమైన పోరాటానికి.. తన రాజకీయ జీవితంలో ఎన్నో తుఫాన్లను తట్టుకుని నిలబడిన గులాబీ దళపతి కేసీఆర్ మళ్లీ సిద్ధమవుతున్నారు. 2004లో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన నాటి చారిత్రాత్మక వ్యూహాన్ని తిరిగి 2029లో పునరావృతం చేస్తూ... ఒకవైపు గజ్వేల్ గడ్డపై ఎమ్మెల్యేగా.. మరోవైపు ఉత్తర తెలంగాణ ఉద్యమ నేలపై ఎంపీగా సమరశంఖం పూరించడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారనే వార్త ఇప్పుడు ప్రతి గులాబీ కార్యకర్త గుండెల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతోంది. తెలంగాణ రాజకీయాలు ఎప్పుడూ ఒక కొత్త మలుపు కోసం ఎదురుచూస్తూనే ఉంటాయి. విజయాలు.. అపజయాలు రాజకీయాల్లో సహజమే అయినా... మళ్లీ పుంజుకోవడం.. మళ్లీ ప్రజాక్షేత్రంలో తిరుగులేని శక్తులుగా నిలబడటమే అసలైన నాయకత్వానికి గురుతు. గులాబీ దళపతి కేసీఆర్ మళ్లీ తన మార్క్ రాజకీయ వ్యూహానికి పదును పెడుతున్నారనే వార్తలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి. 2029 రాబోయే సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ఒక సరికొత్త, అసాధారణమైన వ్యూహంతో ముందుకు రాబోతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకవైపు గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తూనే మరోవైపు ఉత్తర తెలంగాణలోని ఒక కీలక పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా బరిలోకి దిగేందుకు గులాబీ అధినేత సిద్ధమవుతున్నారట..2004 నాటి సెంటిమెంట్... పూర్వ వైభవం దిశగా గులాబీ జెండా ఇది కేవలం ఒక ఎన్నికల వ్యూహం మాత్రమే కాదు... తెలంగాణ గుండెచప్పుడును మళ్లీ మీటే ఒక ఉద్వేగభరితమైన ప్రయత్నం.. 2004 ఎన్నికల్లో కేసీఆర్ కరీంనగర్ ఎంపీగా.. సిద్దిపేట ఎమ్మెల్యేగా పోటీ చేసి సాధించిన అద్భుత విజయం.. ఆ తర్వాతి కాలంలో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన తీరు ఎవరూ మరచిపోలేరు. సరిగ్గా పాతికేళ్ల తర్వాత అదే 2004 నాటి సెంటిమెంట్‌ను.. అదే వ్యూహాన్ని 2029లో పునరావృతం చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఉత్తర తెలంగాణ ఎప్పుడూ గులాబీ దళానికి బలమైన కోట. ఉద్యమ కాలం నుంచి పార్టీకి అండగా నిలిచిన ఆ గడ్డపై కేసీఆర్ స్వయంగా ఎంపీగా పోటీ చేస్తే... ఆ ప్రాంతమంతటా ఒక కొత్త చైతన్యం వెల్లువిరుస్తుందని.. కేడర్‌లో నూరిపోసినట్లు నవనాడుల్లో ఉత్సాహం నిండుతుందని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి. కేసీఆర్ పోటీ చేయడం ద్వారా ఉత్తర తెలంగాణలోని మెజారిటీ అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలను క్లీన్ స్వీప్ చేయవచ్చని పార్టీ అంచనా వేస్తోంది. రాష్ట్రంలో తిరుగులేని అధికారం ఈ మాస్టర్ ప్లాన్ వెనుక కేవలం రాష్ట్రంలో అధికారంలోకి రావడం మాత్రమే కాదు.. కేంద్ర రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషించాలనే భారీ లక్ష్యం ఉంది. గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్రంలో పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడం ఎంత ముఖ్యమో... ఎంపీగా గెలిచి ఢిల్లీ పీఠం వద్ద తెలంగాణ గళాన్ని బలంగా వినిపించడం కూడా అంతే ముఖ్యమని కేసీఆర్ భావిస్తున్నారు. గరిష్ట సంఖ్యలో ఎంపీ స్థానాలను గెలుచుకోవడం ద్వారా కేంద్రంలో చక్రం తిప్పే శక్తిగా బిఆర్ఎస్ ను నిలబెట్టాలనేది ఈ వ్యూహం వెనుక ఉన్న అసలు ఉద్దేశం. సంచలనమా... సవాలా? ఒక దశాబ్ద కాలం చేసిన అనుభవం, తెలంగాణను తీర్చిదిద్దిన శ్రమ, పడిలేచిన కెరటంలా మళ్లీ ప్రజల మధ్యకు వస్తున్న కేసీఆర్ మార్క్ రాజకీయం ఉమ్మడి తెలంగాణను మరోసారి ఊపేస్తుందనడంలో సందేహం లేదు. అయితే మారిన రాజకీయ సమీకరణలు.. ప్రత్యర్థుల వ్యూహాల నడుమ 2004 నాటి మ్యాజిక్‌ను కేసీఆర్ 2029లో మళ్లీ రీక్రియేట్ చేయగలుగుతారా? ఈ సరికొత్త వ్యూహంతో గులాబీ పార్టీకి పూర్వ వైభవం తెచ్చి రాజకీయ సంచలనానికి తెరతీస్తారా లేక ఈ వ్యూహం ఎలాంటి ఫలితాన్ని ఇస్తుంది? అనేది కాలమే నిర్ణయించాలి. తన రాజకీయ జీవితంలో ఎన్నో తుఫాన్లను తట్టుకుని నిలబడిన ఈ వ్యూహకర్త వేసే తదుపరి అడుగుపైనే ఇప్పుడు తెలంగాణ భవిష్యత్తు ఆధారపడి ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు

జొన్న సాగుతో రైతులకు అదనపు ఆదాయం

జొన్న విత్తన మినీ కిట్ల పంపిణీలో ఏఎంసీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి): రైతులు జొన్న పంట సాగుపై ఆసక్తి చూపి, ప్రభుత్వం అందిస్తున్న విత్తన మినీ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ సూచించారు. వికారాబాద్ మండలం నారాయణపూర్ రైతు వేదికలో గురువారం ఎన్ఎఫ్ఎస్ఎన్ఎం--పోషక తృణధాన్యాల పథకం కింద రైతులకు జొన్న విత్తన మినీ కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జొన్న పంట తక్కువ తేమ ఉన్న పరిస్థితుల్లోనూ సాగుకు అనుకూలంగా ఉంటుందని, పోషక విలువలు అధికంగా ఉండే ఈ పంట సాగును రైతులు ప్రోత్సహించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి గోల్కొండ ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ.. జొన్న సాగుతో పంటల వైవిధ్యాన్ని పెంచుకోవచ్చని, తక్కువ నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులకు అనుగుణంగా ఈ పంటను సాగు చేయవచ్చని తెలిపారు. పోషక తృణధాన్యాల సాగు, వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ పథకం కింద వికారాబాద్ మండలానికి మొత్తం 9 క్వింటాళ్ల జొన్న విత్తన మినీ కిట్లు కేటాయించినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు నాణ్యమైన విత్తనాలను వినియోగించి, సరైన సాగు పద్ధతులు పాటిస్తూ మంచి దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం, వ్యవసాయ విస్తరణ అధికారులు అయ్యప్ప, రామాదేవి, రాఘవేందర్ తదితరులు పాల్గొని రైతులకు విత్తన మినీ కిట్లను పంపిణీ చేశారు.

నీటి పొదుపుతోనే భవిష్యత్తుకు భరోసా

స్వచ్ఛమైన నీటిని తాగాలి.. పొదుపుగా వినియోగించాలి

సర్పంచ్ సువర్ణ ప్రభాకర్ రెడ్డి

ధారూర్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి): మండలం పరిధిలోని అంతారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సువర్ణ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జల మహోత్సవం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్య పరిరక్షణ కోసం స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని మాత్రమే వినియోగించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి కొరత ఏర్పడకుండా ప్రభుత్వం సూచించిన విధంగా నీటిని పొదుపుగా వాడుకోవాలని, గ్రామ ప్రజలందరూ సమష్టిగా నీటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పరిగి మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయులకు సత్కారం

పరిగి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): ఉపాధ్యాయులే భావి భారత నిర్మాణ శిల్పులని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి నడవడిక, విలువలతో కూడిన విద్యాబోధన అందించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. పరిగి మండల ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం పరిగి పట్టణంలోని వాసవి కల్యాణ మండపంలో నిర్వహించిన మండల, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి పరిగి మండల విద్యాధికారి ఎం. అంజయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా మండల, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించి, ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. పరిగి నియోజకవర్గంలోని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమని అన్నారు.

కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, పీఏసీఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి, పట్టణ వార్డు కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. పరిగి మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర సంఘ నాయకులు, ఎంఆర్సీ సిబ్బంది కార్యక్రమానికి హాజరయ్యారు. సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, విద్యారంగ ప్రముఖుల సమక్షంలో సన్మాన కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.